

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 26 మే 2026 | వెల : 4/-

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

- ద్రవ్యోల్బణ మనిషి మోదీ: రాహుల్ ఫైర్
- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్‌లో పోస్ట్‌లు చేసిన కాంగ్రెస్ నాయకులు



## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

- నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- కేంద్రం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ
- 2024 మార్గదర్శకాల అమలుపై అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశం
- మళ్లీ పరీక్ష నిర్వహణపై పిటిషనర్ల డిమాండ్





## పద్మ పురస్కారాల ప్రదానం

- ధర్మేంద్ర తరఫున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని
- క్రీడల విభాగంలో పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్



## నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం
- రాష్ట్రంలో మాన్‌సూన్ సీజన్‌పై ఎల్‌నినో ఎఫెక్ట్
- జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో కనిపించనున్న ప్రభావం
- తెలంగాణలో లోటు వర్షపాతం నమోదయ్యే సూచన
- తొలుత కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా

హైదరాబాద్

రాష్ట్రానికి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. రుతుపవనాలు తొలుత ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే నాలుగైదు రోజులు ఆలస్యంగా తీరాన్ని తాకే అవకాశం ఉందని తాజాగా తెలిపింది. తెలంగాణలోకి జూన్ 5 నుంచి 10 తేదీల్లో నైరుతి ప్రవేశించే అవకాశం - మిగతా3లో

# మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి



- మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమం
- సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపు
- మహిళలను బస్సులకు యజమానులు చేశాం
- అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం

హైదరాబాద్

తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అన్ని కలెక్టరేట్‌లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపునిచ్చారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్న రేవంత్ రెడ్డి - మిగతా3లో



## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..

- సహకార బ్యాంకులో వ్యవసాయ రుణాలు రద్దు
- ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం
- ది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే..

# వారి రేషన్ కార్డు రద్దు

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

- రేషన్ కార్డుల అనర్హులను గుర్తిస్తోంది
- అర్హత లేకపోయినా తప్పుడు వివరాలతో పొందినవారిని గుర్తించి కార్డు రద్దు
- వీరిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులే ఎక్కువమంది
- అలాగే రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న వారివి కూడా రద్దు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అనర్హులైనవారిని గుర్తించి రేషన్ కార్డు రద్దు చేస్తోంది. గత కొంతకాలంగా రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అందులో భాగంగా కొంతమంది ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు, అధిక జీతం పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డులను పొందినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. దీంతో వారి కార్డులను పౌరసరఫరాలశాఖ రద్దు చేస్తోంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారిస్తున్నారు. అనంతరం అనర్హులుగా తేలితే రద్దు చేస్తున్నారు. పరిమితికి మంచి భూమి ఉండటం, రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం - మిగతా3లో





## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

- నీట్ పరీక్షపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ..!
- అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా..

# ఇందిరమ్మ ఇళ్లపై పిడుగు

- నిర్మాణ సామగ్రిపై లబ్ధిదారులకు అధిక భారం
- ఇందిరమ్మ ఇళ్లకు ఆటంకం
- ఇందిరమ్మ లబ్ధిదారులపై నిర్మాణ సామగ్రి భారం
- తక్కువ ధరకే సరఫరా చేస్తామన్న మాట క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు



హైదరాబాద్

పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం అమలులో మొదటి నుంచి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. నిర్మాణ సామగ్రి ధరలు పెరుగుదల ఇందిరమ్మ ఇళ్ల పురోగతికి ఆటంకం కలిగిస్తోంది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, ఇతర సామగ్రి ధరల పెరుగుదల లబ్ధిదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. గత కొద్ది రోజులుగా ఇంధన ధరలు పెరగడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. ఇంటికి సంబంధించి ఇసుక, సిమెంట్‌ను తక్కువ ధరకే సరఫరా చేస్తామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. - మిగతా3లో



## యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర

- 'ఎర్రకోట' పేలుడు కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు
- లఖ్‌నవూలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదుల స్కెచ్
- రెక్కీ నిర్వహించిన ముష్కర డాక్టర్ల ముఠా
- ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు

# యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర



దిల్లీలోని ఎర్రకోట బాంబు పేలుడు కేసుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేసిన దర్యాప్తులో భయంకరమైన ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీతో పాటు, జనాలు ఎక్కువగా తిరిగే పలు ప్రముఖ ప్రాంతాల్లో వరుస ఉగ్రదాడులు జరపడానికి నిందితులు ప్లాన్ చేసినట్లు అధికారిక వర్గాలు సోమవారం తెలిపాయి. "ఈ ఉగ్రకుట్రలో భాగంగానే ఎర్రకోట పేలుడు నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహీన్ సయూద్‌లు హరియాణాలోని ఫరీదాబాద్ నుంచి లఖ్‌నవూకు వెళ్లారు. ముందే వేసుకున్న ప్లాన్ ప్రకారం 2025 ఆగస్టు 25 నుంచి 30 మధ్య వీరు లఖ్‌నవూలో రెక్కీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని కీలక భవనాలపై దాడులకు ప్లాన్ చేశారు. అందులో భాగంగా యూపీ అసెంబ్లీ, బాపు భవన్ (సివిల్ సెక్రటేరియట్)తో పాటు జనాలు భారీగా వచ్చే ఇమాంబరా, లాల్‌బాగ్, అమీనాబాద్ ప్రాంతాలపై ముజమ్మిల్ రెక్కీ నిర్వహించాడు. ఈ ప్రాంతాలు తమ ఉగ్రదాడులకు సరిగ్గా సరిపోతాయని నిందితులు భావించారు. ఈ భవన సముదాయాల సమీపంలో పేలుడు పదార్థాలతో నింపిన కారును పేల్చాలని వారు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు" అని ఓ ఎన్ఐఏ అధికారి తెలిపారు.

**మదర్ ఆఫ్ సైతాన్**

ఎన్ఐఏ దర్యాప్తులో మరో కీలక విషయం కూడా బయటపడింది. లఖ్‌నవూలో 'ట్రైఅసిటోన్ ట్రైపెరాక్సైడ్' (టీఏటీపీ) తయారీకి అవసరమైన రెండు రసాయనాలు (ప్రికర్సర్ కెమికల్స్) దొరికే షాపుల కోసం ముజమ్మిల్ తన ఫోన్‌లో వెతికాడు. 'మదర్ ఆఫ్ సైతాన్' అని పిలిచేఈ టీఏటీపీ రసాయనం అత్యంత ప్రమాదకరమైనది. 2025 నవంబర్ 10వ తేదీన దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో కూడా ఇదే రసాయనాన్ని ఉపయోగించారు. ముజమ్మిల్ ఆదేశాల మేరకు షాహీన్ ఆ రసాయన దుకాణాల పేర్లను తన సొంత చేతిరాతతో ఒక కాగితంపై రాసుకుంది. ఆ తర్వాత దీనిని ఆమె తన ఫోన్‌లో ఫొటో తీసుకుంది. ఆ లిస్టును ఎన్?ఐఏ అధికారులు ఆమె ఫోన్ నుంచే స్వాధీనం చేసుకున్నారు.

**బంధువుల ఇంట్లో ఉగ్రవాదుల బస**

లఖ్‌నవూకు రెక్కీ కోసం వచ్చిన ఆ ఇద్దరు ఉగ్రవాదులు లాల్‌బాగ్‌లోని ఖండారీ బజారులో ఉన్న షాహీన్ బంధువుల ఇంట్లో బస చేశారు. ఆ తర్వాత లఖ్?నవూకు చెందిన, ఆ నగరంపై పూర్తి అవగాహన ఉన్న ఒక వ్యక్తి(సాక్షి)ని ముజమ్మిల్ సంప్రదించాడు. తాను చెప్పిన రసాయన దుకాణాలకు స్వయంగా వెళ్లి, సదరు కెమికల్స్ భారీ పరిమాణంలో ఉన్నాయో, లేవో కనుక్కోవాలని కోరాడు. ముజమ్మిల్ బయటి వ్యక్తి కావడం వల్ల నేరుగా వెళ్తే అనుమానం వస్తుందని గ్రహించి, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు స్థానికుడైన ఆ వ్యక్తిని ఈ పని కోసం వాడుకున్నట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి.

**బాంబులు తయారీ కోసం ప్లాన్**

అధికారిక వర్గాల ప్రకారం, ఎర్రకోట పేలుడు కోసం ఈ ఉగ్రవాదులు హరియాణా రాష్ట్రంలో, ఫరీదాబాద్?లోని ఖోరి జమాల్?పూర్?లో ఒక అద్దె ఇంట్లో రహస్యంగా ఉంటూ బాంబులు తయారు చేశారు. అదే విధంగా బాంబులు తయారు చేసేందుకు లఖ్?నవూ నగర శివార్లలో కూడా ఒక నిర్జన ప్రదేశాన్ని వారు వెతికారు. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా పేలుడు పదార్థాలు తయారు చేయాలని ప్లాన్ చేశారు. ఎన్?ఐఏ పలువురు ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పిన వివరాలను సేకరించింది. తమకు దొరికిన ఆధారాలతో సాంకేతిక విశ్లేషణ (టెక్నికల్ అనాలసిస్?) చేసింది. ఉగ్రవాదులకు నిధులు అందే మార్గాలను ట్రేస్ చేసింది. వీటన్నింటినీ లింక్? చేస్తూ ఎన్?ఐఏ జరిపిన సమగ్ర దర్యాప్తులో, టెర్రరిస్టులు లఖ్?నవూలో చేపట్టాలనుకున్న ఉగ్ర దాడుల గురించి తెలిసింది.

**ఉగ్రకుట్ర భగ్నం చేశారిలా!**

2025 నవంబర్? 10న దేశరాజధాని దిల్లీలో ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగింది. ఈ ఉగ్రదాడి గురించి మే 14న ఎన్?ఐఏ 7,500 పేజీల ఛార్జ్?షీట్?ను కోర్టులో దాఖలు చేసింది. అందులో ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నాయి. 'అల్–?ఖైదా ఇన్? ది ఇండియన్ సబ్?కాంటినెంట్?' (ఏక్యూఐఎస్?) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న 'అన్సార్? గజ్వాతుల్ హింద్?' ఉగ్రముఠా ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్?నవూను తమ రహస్య స్థావరంగా మార్చుకోవాలని చూసిందని ఎన్?ఐఏ పేర్కొంది. ఎర్రకోట పేలుడుకు వాడిన బాంబును మళ్లీ అదే సాంకేతికతతో తయారు చేసి లఖ్?నవూలో వరుస పేలుళ్లు జరపడమే వీరి లక్ష్యమని తెలిపింది. అయితే ఎన్?ఐఏ ఈ ఉగ్రకుట్రను ముందుగానే పసిగట్టడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఉగ్రముఠాలో వైద్యులు ఉండడంతో దీనిని 'డాక్టర్స్ ముఠా' లేదా 'వైట్?కాలర్ టెర్రరిస్టులు' అని పిలుస్తున్నారు. వీరు ముందుగా వైద్య వృత్తిలో ఉండి, ఆ తర్వాత ఏక్యూఐఎస్?, అన్సార్? గజ్వాతుల్ హింద్? తీవ్రవాద సంస్థల భావజాలానికి ఆకర్షితులయ్యారు. అయితే వీరి ఉగ్రకుట్రను ఎన్?ఐఏ భగ్నం చేసింది.

# పద్మ పురస్కారాల ప్రదానం





రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ధర్మేంద్ర పేరు ప్రకటించగానే ఆయన కూతురు అహానా డియోల్ భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఈ గౌరవం తమ కుటుంబానికే కాకుండా యావత్ దేశానికి ఆనంద క్షణం అని హేమా మాలిని ఏఎన్ఐతో అన్నారు. "ఇది మమ్మల్ని చాలా సంతోషపరుస్తుంది, యావత్ దేశం సంతోషంగా ఉంది. ఇది ముందే వచ్చి ఉంటే, ధర్మేంద్రజీ చాలా సంతోషించేవారు. ఆయన్ని చూసి అభిమానులు మరింత సంతోషించేవారు." అని ఆమె అన్నారు.

**హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ పురస్కారం**

కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ, కళల విభాగంలో ఆర్. గణేశ్, వాణిజ్యం–పరిశ్రమలు విభాగంలో ఉదయ్ కోటక్‌లు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మరణాంతరం వీకే మల్హోత్రాకు పద్మ భూషణ్ ప్రకటించగా, ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు. క్రీడల విభాగంలో భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

మెడిసెన్ విభాగంలో తెలంగాణకు చెందిన వైద్యులు గూడూరు వెంకట్ రావు, పాల్వొండ విజయ్ ఆనంద్ రెడ్డి పద్మ అవార్డులు అందుకున్నారు. కళల విభాగంలో దీపికా రెడ్డి పద్మ అవార్డు అందుకోగా సాహిత్యం– విద్య విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంపటి కుటుంబ శాస్త్రి పద్మ పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు పద్మ అవార్డు ప్రకటించగా ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కార గ్రహీతల అధికారిక జాబితాను ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. 2026 సంవత్సరానికిగానూ మొత్తం 131 పద్మ పురస్కారాల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలుపగా, మిగతా అవార్డులను రెండో విడత జరిగే కార్యక్రమంలో అందజేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. కళలు, సాహిత్యం, సామాజిక సేవ, వైద్యం, విద్య, ప్రజా సేవ వంటి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు సమాజానికి అందించిన విశిష్ట సేవలు, అంకితభావం, దీర్ఘకాలిక కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాలను అందజేస్తారు.

**పద్మవిభూషణ్?**

ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్
అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్
కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్
సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

**పద్మభూషణ్?**

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)– అమెరికా
మమ్ముట్టి (కళలు)– కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)– మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)– తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)– మహారాష్ట్ర
ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)– తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)– కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)– ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం–పరిశ్రమలు)– మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)– దిల్లీ
వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)– కేరళ
విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)– అమెరికా
భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)– ఉత్తరాఖండ్

## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..



తమిళనాడు రైతులకు సీఎం విజయ్ శుభవార్త చెప్పారు. సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు గరిష్టంగా రూ.50,000 వరకు రుణమాఫీ లభిస్తుంది. ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే. విజయ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పేద, సన్నకారు రైతులకు అప్పుల నుంచి భారీ ఊరట లభించనుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల తమిళనాడులోని 14.22 లక్షల మంది రైతులకు మేలు జరగనుంది. ఈ రుణ మాఫీ వల్ల ప్రభుత్వానికి రూ.2,044 కోట్ల భారం పడుతుంది. ఇటీవలి కాలంలో సీఎంగా విజయ్ తీసుకున్న కీలక నిర్ణయం ఇది. మరోవైపు కావేరి నదిపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టనున్న మేకేడాటు డ్యామ్ ప్రాజెక్ట్ నిర్మాణంపై కూడా అధికారులతో సీఎం విజయ్ చర్చించారు. కర్ణాటక చేపట్టనున్న ఈ ప్రాజెక్టును తమిళనాడు వ్యతిరేకిస్తోంది. దీనివల్ల తమ రాష్ట్రంలోని రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది. కావేరి నదీ జలాల విషయంలో తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇక, మేకేడాటు డ్యామ్ ప్రాజెక్ట్‌కు ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం భూమి పూజ నిర్వహించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తమ రైతుల హక్కులకు నష్టం జరుగుతుందనేది తమిళనాడు ప్రభుత్వ వాదన. ఈ విషయంలో గతంలో తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను ఇటీవలే సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశం కేంద్ర నిపుణుల పరిధిలోకి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తదుపరి న్యాయబద్ధమైన చర్యలను వేగవంతం చేయాలని సీఎం విజయ్ ఆదేశించారు. మేకేడాటు డ్యామ్ ప్రాజెక్ట్ ద్వారా తమ రాష్ట్రానికి తాగునీటి సమస్య తీరుతుందని, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుందని కర్ణాటక ప్రభుత్వం చెబుతోంది.

## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

2026 జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షను సజావుగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు, అడ్మినిస్ట్రేటర్లకు లేఖ రాశారు. ప్రస్తుతం దేశంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యం, హెల్త్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షా హాళ్లలో అన్ని అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలో పరీక్షలు నిర్వహించే జిల్లా అధికారులు, అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, అలాగే ఇతర విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. అలాగే అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాల న్నారు. విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలను కోరారు.

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదుపును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని ఆరోపించింది. ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోంది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్పటికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతున్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఈ పెరుగుదల ధోరణి ఇలాగే కొనసాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. "ద్రవ్యోల్బణ సూత్రధారి మోదీ మళ్లీ ఆయన పనితనం చూపించారు. మీ జేబును నిశ్శబ్దంగా దోచుకునేలా పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతున్నారు. కానీ మోదీ ఆ ??సమయంలో ఎన్నికలతో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే, పెట్రోల్–డీజిల్ ధరను రూ.8 పెంచారు. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, మిగతా సమయంలో ప్రజల జేబులకు చిల్లు పెట్టడమే ద్రవ్యోల్బణ మానవుడు మోదీ చేసే ఏకైక పని"

**'ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదు'**

ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం పెరిగాయని ఖర్గే వెల్లడించారు. కానీ 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41 మాత్రమే అన్నారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ ధరను 43.01 శాతం పెంచిందన్నారు.

**67.87 శాతానికి పెరుగుదల**

డీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని ఆయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజల కంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం బీజేపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు. "గత 12 ఏళ్లలో ప్రభుత్వం రూ. 42 లక్షల కోట్లు దోచుకుంది. ఇది రోజుకు దాదాపు రూ.1,000కి సమానం. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లకు మరో దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై ప్రభావాన్ని చూపుతుంది. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తుంది" అని ఖర్గే అన్నారు.

## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్–యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అంశం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్పట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమలుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్–యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదించారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలుపై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియజేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాకృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది.

# ఇందిరమ్మ ఇళ్లపై పిడుగు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారులు చెబుతున్న ధరకు, వారు తెస్తున్న సామగ్రి ధరకు తేడా లేకుండా ఒకేలా ఉంది.

**సామాన్యులపై అధనపు భారం :**

కరీంనగల్ జిల్లాలో ఇందిరమ్మ పథకం మొదటి దశ 10,860 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో 8,992 ఇళ్లకు మార్కింగ్ చేసి పనులు మొదలుపెట్టారు.

బేస్‌మెంట్ ఫేజ్ 1,601, గోడల దశలో 981, స్లాబ్ దశలో 4,009 ఉన్నాయి. 1,057 నిర్మాణాలు పూర్తితో పాటు గృహ ప్రవేశాలు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో 1,898 ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం చేయాల్సి ఉంది.

ఇంటి స్థలం విషయంలో కొందరు కుటుంబ సభ్యుల మధ్య వివాదం ఉండగా, మరికొందరు భూమి కొరత కారణంగా నిర్మాణాలు ప్రారంభించలేకపోయారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరగకుండా సర్కారు నియంత్రణ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఇనుము, సిమెంట్ వంటి నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ఇసుక, మట్టి, కంకర, మొరం, కూలీలు, ఇంటి నిర్మాణంలో వాడే కర్రతో పాటు ఇతర సామగ్రి ధరలు ధరలు కూడా పెరుగుతుండటంతో ఇప్పుడు మరింత ఆర్థిక భారంగా మారుతోంది.

"ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సామగ్రి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆరు నెలల కిందటి కంటే ప్రస్తుతం ఎక్కువ ధరలుండటం, మేస్త్రీలు, సెంట్రింగ్ నిర్వాహకులు కూలీ ధరలు అమాంతం పెంచడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది"

నిర్మాణ సామగ్రి కొరతే కారణం : ప్రస్తుతం ఇంధన ధరలు పెరగడంతో ఇసుక సరఫరాకు మరింత డిమాండ్? పెరిగింది. ప్రభుత్వ సరఫరా అందని పరిస్థితుల్లో ప్రైవేటుగా కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు అదనంగా




చెల్లించాల్సి వస్తోంది. అలాగే సిమెంట్?, ఉక్కు, ఇటుక ధరలు సామాన్య పేదలకు అందని స్థాయికి చేరాయి. గతంలో ధరల నియంత్రణ కోసం కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా, అవి కాగితాలకే పరిమితమయ్యాయి.

**రుణాలు, బిల్లుల సమస్యలు**

మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అనేక చోట్ల క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు, కూలీలు ముందుకు రావడం లేదని, దీంతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలన్నా తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సమాచారం.

**క్షేత్రస్థాయి చర్యలు అవసరం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయం సాధించాలంటే కేవలం నిధుల విడుదల సరిపోదని ప్రజలు చెబుతున్నారు. నిర్మాణ సామగ్రిపై ధరల నియంత్రణ, ఇసుక సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, రుణాల తక్షణ అమలు, అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే పేదల ఇళ్ల కల నిజమవుతుందని, లేకపోతే ఆశలతో ప్రారంభమైన ఈ పథకం నత్తనడకనే సాగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మహేష్ గౌడ్‌కు పొగపెడుతున్నారా...

**హైదరాబాద్ :** ఏం జరిగిందో తెలియదు. ఏం జరుగుతుందో కూడా తెలియదు. కాకపోతే మాడు వాసన వస్తోంది. దీనికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ఎవరు కూడా తమకేం తెలియదు అన్నట్టుగా మొహాలు పెడుతున్నారు.. కానీ ఇలా పార్టీ ప్రజల్లో పరువు పోగొట్టుకుంటుంటే.. ఆ తదుపరి ఏం జరుగుతుందనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నది ఇదే.ఆ మీడియా ఛానల్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన అనుకూలమైన వార్తలు.. ప్రభుత్వానికి సంబంధించిన అడుకూలమైన కథనాలను అది ప్రసారం చేస్తూ ఉంటుంది. అటువంటి చానల్లో ఉన్నట్టుండి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వ్యతిరేకంగా కథనాలు ప్రసారమవుతున్నాయి. ఇది ఒక రకంగా ఆశ్చర్యాన్ని కలిగించింది. అసలు మహేష్ కుమార్ గౌడ్ కు పొమ్మనలేక పగబెడుతున్నారా అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.. ప్రతిష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత మహేష్ కుమార్ గౌడ్ క్యాడర్ కు దగ్గరగా ఉండటం లేదు.. ప్రభుత్వ పథకాలను ఆయన ప్రచారం చేయడం లేదు. విదేశాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. పార్టీకి సంబంధించిన సామాజిక మాధ్యమాల విభాగాలను కూడా అంతగా శక్తివంతం చేయలేదు. దీంతో భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా రెచ్చిపోతుంది. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాన్ని తీవ్రమైన ఇరకాటంలో పెడుతోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉంటే.. మహేష్ కుమార్ గౌడ్ పెద్దగా పట్టించుకోవడంలేదని ఆ చానల్లో వరుసగా కథనాలు ప్రసారం అయ్యాయి.ఆ చానల్ యాజమాన్యంలో కొంతమంది వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత దగ్గర మిత్రులని తెలుస్తోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆ ఛానల్ యాజమాన్యానికి సంబంధించిన దగ్గర వ్యక్తికి ఇవ్వలేదని.. అందువల్లే మహేష్ కుమార్ గౌడ్ మీద ఈ స్థాయిలో నెగిటివ్ వార్తలు ప్రసారం చేస్తున్నారనే వాదనలు లేకపోలేదు. అయితే



మహేష్ కుమార్ గౌడ్ ఆ చానల్ తనపై ప్రసారం చేసిన వ్యతిరేక కథనాల పట్ల స్పందించారు. మీడియా మీద గౌరవం ఉంది కాబట్టి తాను ఏమీ అనలేకపోతున్నారని.. కాలమే అన్నిటికి సమాధానం చెబుతుందని ఆయన ప్రకటించారు.ఆ చానల్ ప్రసారం చేసిన కథనాన్ని కాస్త పక్కన పెడితే మహేష్ కుమార్ గౌడ్ టీపిసిసి ప్రెసిడెంట్ అవ్వడానికి ముఖ్య కారకుల్లో రేవంత్ రెడ్డి కూడా. పైగా ఇటీవల ఆయన 2034 వరకు కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మహేష్ కుమార్ గౌడ్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీ ముఖ్యమంత్రి అవతారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆ ప్రకటన చేసిన తర్వాత.. మహేష్ కుమార్ గౌడ్ బీసీ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం సీఎం రేవంత్ రెడ్డికి నచ్చలేదని తెలుస్తోంది. పైగా కాంగ్రెస్ పార్టీలో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఒక వర్గంగా.. రేవంత్ రెడ్డి మరొక వర్గం గా ఉన్నారని ప్రచారం జరుగుతుంది. అయితే మహేష్ కుమార్ గౌడ్ మీద ఇలాంటి కథనం ప్రసారం కావడం పట్ల కాంగ్రెస్లో ఉన్న అంతర్గత పోరు మరొకసారి బయటపడింది. కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారత దేశంలో మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉంది.. తమిళనాడులో అధికార భాగస్వామి పార్టీగా ఉంది.. అయితే కర్ణాటకలో అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణనే కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా ఉంది. ఎందుకంటే ఇక్కడ నాయకులు అధిష్టానానికి ఇప్పుడు బలమైన మద్దతు ఇస్తున్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత పోరుతో అసలుకే మోసం తెచ్చుకునే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# పోటెత్తుతున్న వాటర్ ట్యాంకర్లు..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటి కొరత తీవ్రమవుతోంది. దీంతో జలమండలి వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మే నెల మొదటి 20 రోజుల్లోనే నగరంలో సుమారు 2.60 లక్షల ట్యాంకర్ల నీటిని సరఫరా చేసినట్లు జలమండలి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వారం రోజులుగా రోజుకు సగటున 12 వేలకు పైగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.సాధారణంగా ప్రతి ఏడూ ఏప్రిల్ నెలలో ట్యాంకర్లకు ఎక్కువ డిమాండ్ ఉండి, మే నెల వచ్చేసరికి కాస్త తగ్గుముఖం పట్టేది. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం మాత్రం భిన్నంగా మారింది. ఏప్రిల్ కంటే మే నెలలోనే ట్యాంకర్ల కోసం బుకింగ్‌లు పోటెత్తుతున్నాయి. గత సంవత్సరం మే నెల మొత్తం మీద కేవలం 1.69 లక్షల ట్యాంకర్ల డిమాండ్ మాత్రమే ఉండగా, ఈసారి మే 20వ తేదీ నాటికే ఆ సంఖ్య 2.60 లక్షలకు చేరింది. రాబోయే రోజుల్లో వర్షాలు పడేవరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.భవిష్యత్తులో నీటి సరఫరాలో మరిన్ని ఇబ్బందులు వస్తాయేమోననే ఆందోళనతో నగరవాసులు పెట్రోల్ కొరత ఏర్పడినప్పుడు నిల్వ చేసుకునే విధంగా, ముందస్తుగా ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారు. అవసరం



లేకపోయినా ముందే ట్యాంకర్లను తెప్పించుకుని నిల్వ చేసుకుంటుండటంతో సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. దీనివల్ల నిజంగా నీటి అవసరం అత్యవసరంగా ఉన్నవారికి సకాలంలో ట్యాంకర్లు అందక ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఒత్తిడిని అధిగమించడానికి, ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లోనే సరఫరా చేసేలా జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలో గడిచిన మూడేళ్ల కాలంలో మే నెల మొదటి 20 రోజుల్లో సరఫరా చేసిన వాటర్ ట్యాంకర్ల గణాంకాలను పరిశీలిస్తే డిమాండ్ ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టమవుతోంది. 2024 మే 20వ తేదీ నాటికి నగరంలో 1,18,191 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయగా, 2025 నాటికి ఆ సంఖ్య 1,69,347 ట్యాంకర్లకు పెరిగింది. ఇక ఈ సంవత్సరం (2026) మే నెలలో ఎండల తీవ్రత తీవ్రరూపం దాల్చడంతో, మే 20 నాటికే రికార్డు స్థాయిలో ఏకంగా 2,59,809 ట్యాంకర్ల నీటిని జలమండలి సరఫరా చేయాల్సి వచ్చింది. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నీటి కొరత, ట్యాంకర్ల బుకింగ్‌లు ఆల్‌టైమ్ హై రికార్డును నమోదు చేశాయి.

## మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 29 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదని ఆరోపించారు. మహిళలను బస్సులకు యజమానులు చేశామని, అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించామని అన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, బ్యాంక్ లోన్లు చెల్లింపులో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు మొదటి స్థానంలో ఉన్నాయని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం గోడౌన్‌లకు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ దగ్గర నుంచే మిల్లర్లు వడ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు.

**ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటేనే**

మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టాలని కోరారు. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండని తెలిపారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని, తాము మహిళలను ఆడపడుచుగా భావించి చీరలు పంచుతున్నామని, ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ప్రజా ప్రభుత్వం కలకాలం ఉంటుందని వివరించారు.

**మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన**

రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్చువల్‌గాస్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. "మహిళా సంఘాలు ఉత్పత్తుల గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించి మహిళలతో రైస్ మిల్లులు పెట్టించే బాధ్యత తీసుకుంటాం. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గౌడౌన్లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. దళారులు, వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని గుర్తించి ఇకపై మహిళా సంఘాల వద్దే వడ్లు భద్రపరుస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదు. మహిళలను బస్సులకు యజమానులు చేశాం. అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టండి. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండి. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఈ ప్రభుత్వం కలకాలం ఉంటుంది"

## నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం

-మొదటిపేజీ తరువాయి

ఉందని చెప్పింది. ఈ ఏడాది మాన్‌సూన్ సీజన్‌పై ఎల్‌నినో ప్రభావం పడనుందని.. జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో దీని ప్రభావం చూపనుందని వెల్లడించింది. దీంతో తెలంగాణలో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురవగా.. ఘట్‌కేసర్‌లో వడగాళ్ల వర్షం పడింది.

**విద్యుత్ సరఫరాకు అంతరాయం**

మెదక్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షం కారణంగా జిల్లా కేంద్రంలోని గంగినేని థియేటర్ సమీపంలో రోడ్ జలమయమైంది. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్?కు తీవ్ర అంతరాయం కలిగింది. జిల్లాలోని ర్యాలమడుగు గ్రామంలో వర్షం కారణంగా ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నెలకొరిగింది. ఇదే తరహాలో మంభోజిపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షంతో పాటు ఈదురు గాలుల కారణంగా 3 విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

తడిసి ముద్దయిన వడ్లు వర్షం కారణంగా మెదక్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం బస్తాలు తడిశాయి. మగ్దుంపూర్ కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన 2 లారీల వడ్లు తడిసి ముద్దయ్యాయి. ధాన్యం తడిసిపోవడంతో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

**ఈదురు గాలులకు చెట్లు నేలమట్టం**

సూర్యాపేట జిల్లాలోని పాలకవీడు మండలంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతంలోని కొన్ని చోట్ల ఈదురు గాలులకు అనేక చెట్లు నేలమట్టం అయ్యాయి. ఒరిగిన విద్యుత్ స్తంబాలు, తెగిన విద్యుత్ వైర్లు కారణంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదులుగాలుల కారణంగా జిల్లాలోని పాలకవీడు మండలం చెరువు తండా గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలి ఇంటి పైకప్పుగా ఉన్న రేకులు నేలమట్టం అయ్యాయి. దీంతో ఇంట్లోని సామాగ్రి తడిసి ముద్దయింది. దీంతోపాటు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా ఆస్తి నష్టం వాటిల్లింది.

## వారి రేషన్ కార్డు రద్దు

-మొదటిపేజీ తరువాయి

ఉండటం, ఐటీ రిటర్న్స్ దాఖలు చేసేవారిని గుర్తించి అనర్హులుగా ప్రకటిస్తున్నారు.

**ప్రభుత్వ విచారణలో తేటతెల్లం..**

ఇక అధిక జీతాలు పొందుతున్న ప్రైవేట్ ఉద్యోగులను కూడా గుర్తించి రేషన్ కార్డు కట్ చేస్తున్నారు. కొంతమంది తప్పుడు సమాచారంతో రేషన్ కార్డు పొంది ఇన్నాళ్లూ ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. దీంతో వీరిని గుర్తించే ప్రక్రియను రేవంత్ సర్కార్ చేపట్టి అనర్హులను ఏరివేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలు చేసే కొంతమంది కూడా రేషన్ కార్డు పొంది ఉన్నారు. ఇక నెలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు జీతాలు పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డు కలిగి ఉన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కొంతమంది ఇప్పటివరకు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో కొనసాగడం వల్ల వారి వివరాలు తెలియలేదు. కానీ తల్లిదండ్రుల నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొంతమంది కార్డులు పొందారు. దీంతో వీరి వివరాలు ఇప్పుడు బహిర్గతం కావడంతో గుట్టు రట్టయింది. డేటా విశ్లేషణ, అధికారుల క్షేత్రస్థాయి పరిశీనలో వీళ్లు అనర్హులుగా ఉన్నట్లు బయటపడింది.

**వీరి రేషన్ కార్డు కట్**

-గ్రామీణ ప్రాంతాల్లో 3.20 ఎకరాల కంటే ఎక్కువ తరి భూమి ఉండటం
-7.20 ఎకరాల కంటే ఎక్కువ కుష్కి భూమి ఉండటం
-వార్షిక ఆదాయం రూ.6 లక్షల కంటే ఎక్కువగా ఉండటం
-ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లిస్తూ ఉండటం

## వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య

**ప్రియుడితో కలిసి హత్య చేసి, జేసీబీ సహాయంతో మృతదేహం పూడ్చివేత**

**సంగారెడ్డి** వివాహేతర సంబంధానికి అడ్డుగా వున్నాడని భర్తను భార్యే హతమార్చింది. పైగా ప్రియుడితో కలిసి మృతదేహాన్ని జేసీబీ సహాయంతో పూడ్చివేసింది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో నివసిస్తూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కల్పన నర్సుగా పని చేస్తోంది. కొన్ని నెలలుగా ఎల్గోయి గైని పండరి అలియాస్ చింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని, అడ్డుగా ఉన్నాడని ఈ నెల 16వ తేదీన భర్త ముత్యంరెడ్డిని హతమార్చింది. చనిపోయిన తన సోదరుడికి సమాధి కట్టిస్తామని చెప్పి జేసీబీ సహాయంతో గ్రామ శివారులోని తన పొలంలో గుంత తవ్వించి, భర్త మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. తరువాత ఈ నెల 18వ తేదీన భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది నిందితురాలు. విచారణ క్రమంలో అనుమానం వచ్చి నిలదీయగా, తన ప్రియుడితో కలిసి తానే ముత్యం రెడ్డిని హతమార్చినట్లు అంగీకరించింది. దీంతో 9 రోజుల తరువాత పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# రోడ్లకు ఇరువైపులా చేరిన అపరిశుభ్రత..

కామన్ ప్లాట్ ఫాం క్రాంతివర్మ

**రాజేంద్రనగర్,మే25(సూర్యరేఖ)** రోడ్లకు ఇరువైపులా చేరిన అపరిశుభ్రతతో వాహనదారులకు ప్రమాదాలు-తక్షణ శుభ్రత చర్యలు తీసుకోవాలని కామన్ ప్లాట్ ఫాం క్రాంతివర్మ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. .రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అనేక ప్రధాన రహదారులు,కాలనీ రోడ్లకు ఇరువైపులా గాలి దుమారంతో దుమ్ము,దుబ్బ,చెత్త అధికంగా చేరటం వల్ల సాధారణ ప్రజలు,వాహనదారులు,ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రేమావతిపేట్-భవానీకాలనీ నుంచి 294 పిల్లర్ వరకు,అలాగే డైరీ ఫార్మ్ నుండి అత్తాపూర్ వరకు రోడ్ల ఇరువైపులా చెత్త,దుబ్బ, ఇసుక,కంకర రాళ్లు ఎక్కువ మొత్తంలో కనిపిస్తున్నాయన్నారు.భారీ వాహనాలు వెళ్లినప్పుడు రోడ్డు పక్కన ఉన్న దుబ్బ,చెత్త గాల్లోకి ఎగిరి వాహనదారుల కళ్లలో పడుతోందన్నారు.ఇది ప్రమాదాలకు దారి తీస్తోందన్నారు.ద్విచక్ర వాహనదారులు రోడ్డు పక్కన ఉన్న దుబ్బపై వెళ్లినప్పుడు స్కిడ్ అయ్యి పడిపోతున్నారన్నారు.దుమ్ము కారణంగా కంటి సమస్యలు,అలర్జీలు,ఊపిరితిత్తుల సమస్యలు పెరుగుతున్నాయన్నారు. పాదచారులు, స్కూల్ పిల్లలు,వృద్ధులు నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. వర్షం పడినప్పుడు ఈ దుబ్బ బురదగా మారి రోడ్లు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు.భారత రాజ్యాంగం అధికరణ 21 ప్రకారం ప్రజల భద్రతను,ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వం,స్థానిక సంస్థల బాధ్యత అన్నారు.అలాగే జీహెచ్ఎంసీ చట్టం 1955 ప్రకారం ప్రజా రహదారులను శుభ్రంగా ఉంచడం జీహెచ్ఎంసీ ప్రధాన కర్తవ్యమన్నారు.రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రోడ్లకు ఇరువైపులా చేరిన దుమ్ము,దుబ్బ,చెత్తను 7 రోజుల్లోపు పూర్తిగా తొలగించాలన్నారు.రోజువారీగా మెకానికల్ స్వీపింగ్,నీటి చల్లే ట్యాంకర్లు వినియోగించి దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలన్నారు.నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై పడేసే వ్యక్తులు,సంస్థలపై తగిన జరిమానాలు విధించాలన్నారు.ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ప్రజల



ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని,కావున పై సమస్యలను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# గగన్ పహాడ్ రహదారులపై పేరుకుపోతున్న సిమెంట్ దుమ్ము,ధూళి వ్యర్థాలను తొలగించాలి..



కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంట్ ను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలి..

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేసిన రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి

**రాజేంద్రనగర్,మే25(సూర్యరేఖ)** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి గగన్‌పహాడ్,రాజేంద్రనగర్ ప్రాంతాలలో కొనసాగుతున్న తీవ్రమైన కాలుష్యం,రహదారులపై పేరుకుపోతున్న దుమ్ము,సిమెంట్ ధూళి కారణంగా ప్రతిరోజూ సంభవిస్తున్న ద్విచక్రవాహన ప్రమాదాల అంశంపై శీలం తిరుపతి రెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గగన్ పహాడ్ లో జనావాసాల మధ్య ఉన్న కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంట్ ను తొలగించి ప్రజలను దుమ్ము,ధూళి,కాలుష్యం నుండి రక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శీలం తిరుపతిరెడ్డి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ వెంకట్ నర్సుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..ప్రెస్టిజ్/కల్పతరు ప్రాజెక్ట్ సమీపంలో నిర్వహించబడుతున్న కాంక్రీట్ మిక్సింగ్ కార్యకలాపాల వల్ల స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.సిమెంట్ ధూళి,వాయు కాలుష్యం,శబ్ద కాలుష్యం,రహదారులపై మట్టి పేరుకుపోవడం వంటి కారణాల వల్ల వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేశారు.గగన్ పహాడ్ లో అనధికారికంగా కాంక్రీట్ మిక్సింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కాంక్రీట్ మిషన్ లారీలు పొద్దున నుండి రాత్రి వరకు నిరంతరాయంగా రహదారుల వెంట తిరుగుతుండడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నట్లు తెలిపారు.లారీలు



ప్రయాణించే రహదారి పక్కన ఉన్న ఇల్లు అన్ని సిమెంటు,దుమ్ము,ధూళితో నిండిపోయాయని చెప్పారు.అలాగే గగన్ పహాడ్ లో ఎలాంటి అనుమతులు లేకుండా బ్యాటరీ పరిశ్రమలు సైతం కొనసాగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫిర్యాదును పర్యావరణ ఇంజనీర్ ఎం.వెంకట్ నర్సు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదే విధంగా కాలుష్యానికి కారణమవుతున్న బ్యాటరీ కంపెనీపై కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఔరది రమేష్,ధనంజయ్ రెడ్డి,రవికుమార్,పాపిరెడ్డి,వెంకట్ రెడ్డి,మల్లా రెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హతలులేనివారికి ట్రాన్స్పోర్టు కాంట్రాక్టులు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు. నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం నీటి పాలుఅవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. గౌరవ నిరంజన్ రెడ్డి పత్రికా సమావేశంలోని ముఖ్యాంశాలు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో కుప్పలు, కుప్పలుగా ధాన్యం తడిసిపోయింది. రైతులు తమ ఆగ్రహ జ్వాలలు ,నిరసన తెలిపారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల,ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసిపోయింది.యూరియా కోసం రోజులు తరబడి క్యూలైన్లలో రైతులు వేచి చూసారు.సి.ఎం. మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం అని బాధ్యతారహితంగా ప్రకటనలు చేశారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించి అమ్ముకోలేని దుస్థితి.కె.సి.ఆర్ హయాములో ప్రతి గింజా కొన్నాం.కె.సి.ఆర్ తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజా కొని రైతులను ఆదుకున్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ లోపం.5లక్షల 42వేల హెక్టార్లలో ధాన్యం పండింది.లారీలు,ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ ఇచ్చారు.ట్రాన్స్పోర్ట్ టెండర్లలో లోపం జరిగింది.సివిల్ సప్లైస్ అధికారికి స్టీఫెన్ రవీంద్ర కి నా డిమాండ్ అర్హతలేని ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఒకటే ఏజెన్సీ పలుచోట్ల అవకాశం. పక్షపాత ధోరణితో కేసులు అయిన మిల్లర్లకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.ఒక మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారు విచారణ చేపట్టాలని డిమాండ్.మంత్రి,ఎం.ఎల్.ఏలు తమ అనుచరులకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.జిల్లాలో 57మిల్లుల్లో పంచనామా చేసి కేవలం 34 మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నారు. మిగతా మిల్లులు అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోలేదు.పక్షపాత ధోరణితో తమ అనుంగు మిల్లర్ల కు కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.మిల్లర్ల సంఘం అధ్యక్షులుపై కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.సోలీపూర్ కు సంబంధించిన మిల్లర్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం గండి అయిన ధాన్యం కేటాయింపు.ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ చేపట్టి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్.కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్ కు వస్తుంది.45లక్షల మక్కజొన్న మార్కెట్ కు వచ్చింది.రైతులను గాలికి వదిలేసిన

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం,

### ”రైతు గోస - బీజేపీ భరోసా” యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన “రైతు గోస - బీజేపీ భరోసా” యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ ‘రైతు గోస - బీజేపీ భరోసా’ యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం.అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## మెట్రోకు రీ ఫైనాన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎఖీఈఅ) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు.

**రుద్రవరం :** మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం మండలంలోనికోటకొండ గ్రామంలో ఖరీఫ్ సీజన్ లో ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందువలన రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని డాక్టర్ సహదేవరెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ ఏ ఆర్ ఎస్ మార్టేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ లో వర్షాలు తక్కువగా ఉండడం వలన వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ కాల పరిమితి బెట్టను తట్టుకోగల పంటలైన ఆపరాలు పప్పు దినుసులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు ముందుగా జీలుగా జనము లేదా పిల్ల పెసర పిఎండిఎస్ కిట్లను భూమిలో వేసి కలదున్ని భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. వరిలో విచక్షణా రహితంగా ఎరువులు వాడకం తగ్గించి తగు మోతాదులో ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అదిక ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు.అలాగే తెజెస్వర్ రావు శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఏర్పడి వ్యవసాయం చేయడం వలన మార్కెట్ ధరలను సొంతంగా నిర్ణయించుకొని మంచి లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ మంజునాథ్ ఆర్ ఎ ఆర్ఎస్ నంద్యాల మాట్లాడుతూ వివిధ రకాల పంటలలో వచ్చే చీడపీడల యాజమాన్యం వాటి పైన నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది. రైతులు తప్పనిసరిగా డ్రోన్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల బృందం సమన్వయ కర్త డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన వెంటనే మేలైన విత్తన ఎంపిక ముఖ్యమని విత్తనం మంచిదైతే పంట దిగుబడులు బాగుంటాయని రైతులకు తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య మాట్లాడుతూ గతంలో వ్యవసాయం ఇప్పటికీ జరుగుతున్న వ్యవసాయం గురించి వాటి తారతమ్యాలు పంట మార్పిడి వంటి వాటిపై రైతులకు సలహాలు సూచనలు అందించడం జరిగినది. రైతులు మొక్కజొన్న బదులు సోయా చిక్కుడు ఆముదం వంటి పంటలను వేసుకోవాలని సూచించారు .జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యం రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడకుండా పసు పోషణ కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని రైతులకు తెలిపారు. విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉమాదేవి గ్రామ పెద్దలు జంగిటి రాజు, వెంకటపతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హోంగార్డు నాముండ్ల సుందరయ్యకు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు?

**కరీంనగర్ :** హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాముండ్ల సుందరయ్య పదవీ విరమణ సందర్భంగా సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై,సుందరయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.?ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.నైట్ డ్యూటీ కోర్టు వాచ్ విధులు నిర్వహించిన సుందరయ్య , 16-3-1996 న విధుల్లో చేరి తన 30 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన సుందరయ్య శేష జీవితం సుఖసంతోషాలతో,

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి..





జిల్లా కాంగ్రెస్ నేత ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి

అబ్బాయిపాలెంలో రూ.1.36 లక్షలతో రోడ్డు పనులకు శ్రీకారం..

**మరిపెడ,మే25(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నేత ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఆగస్తేశ్వర స్వామిగుట్టకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ...పంచాయతీ రాజ్ శాఖ నిధుల నుంచి రూ.1.36 లక్షలతో చేపట్టనున్న ఈ పనులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడనున్నాయని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతోందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అనేక సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల దరి చేరుతున్నాయని ఆయన తెలిపారు.జాతీయ రహదారి 365నుంచి ఆగస్తేశ్వరస్వామిగుట్ట వరకు సుమారు కిలోమీటర్ మేర రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు యుగంధర్ రెడ్డి వెల్లడించారు.చెరువు కట్టకు ఇరువైపులా పెరిగిన జంగిల్ కటింగ్ తొలగించి,ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేలా తారు రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆగస్తేశ్వరస్వామిగుట్టకు వెళ్లే భక్తులకు,స్థానిక ప్రజలకు ఈరహదారి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి రాకపోకలు సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న,ఉపసర్పంచ్ ఎస్ కె.షరీఫ్,వార్డు సభ్యులు జినక ఉపేందర్,బోడ రామ్‌సింగ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కుడితి నరసింహారెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జినక ప్రమోద్,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,కరోబార్ అల్వాల యాదగిరి, నాయకులు అలువాల శ్రీనివాస్,బోడ రవి,మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య,తల్లాడ లక్ష్మీకాంత్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ వేంకటేశ్వరకాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం..

రూ.60 లక్షలతో కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

హెచ్ఎండబ్ల్యుఎస్ సహకారంతో నిధులు మంజూరు..

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మే25(సూర్యరేఖ)** మాస్టర్ షెఫ్ సంతోష్ డాబా వద్ద ఉన్న ఉప్పల్ వేంకటేశ్వరకాలనీ వాసులు గత కొంతకాలంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షం వస్తే మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన,దోమల బెడద అధికమైంది.కాలనీ వాసులు ఈ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆయన వెంటనే స్పందించి కాలనీలో పర్యటించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు.

**పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితమే సమస్య పరిష్కారం..**

హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి అధికారులతో సమన్వయం చేసి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించారు. వెంకటేశ్వరకాలనీ,సూర్యనగర్ కాలనీలో కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..."ప్రజా సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరించడమే మా బాధ్యత.వేంకటేశ్వరకాలనీ వాసుల డ్రైనేజీ బాధ చూశాను.రూ.60 లక్షలతో నాణ్యమైన కొత్త యుజిడిలైన్ వేస్తున్నాం..డ్రైనేజీ పనులు పూర్తి కాగానే తొందరలోనే సీసీ రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తాం.. ఇకపై మురుగునీరు రోడ్డు మీదకు రాదు"అని హామీ ఇచ్చారు.సమస్య పరిష్కరించిన పరమేశ్వర్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపి,సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి వేణు,నాయపు వెంకటేష్,కిషోర్, డేవిడ్, అయోధ్య, బిట్ల బాబు,సల్లా ప్రభాకర్ రెడ్డి,కడప నర్సింగ్ ఫరాన్, పవన్, నవీన్, చెన్ రెడ్డి పాపిరెడ్డి,చంద్ర,మంగళ్,సుబ్బారావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింకానగర్ శ్రీహరిహరక్షేత్రం చిలుకేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.21లక్షలు విరాళాలు ప్రకటించిన

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్

జల్లి మోహన్,ను సత్కరించి అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,మే25(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని శ్రీహరిహార క్షేత్రం చిలుకేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ రూ. 21లక్షల విరాళాన్ని ప్రకటిచ్చారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్ఫూర్తితో ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.చిలుకానగర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న జల్లి మోహన్,ఇప్పటికే చిలుకానగర్ ప్రాంతంలో సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా పోలీస్ ఔట్‌పోస్టింగ్ ఏర్పాటు చేయడం,మైసమ్మ ఆలయం ముందు కమన్ ఆర్చ్ నిర్మాణం చిలుకానగర్ బొడ్రాయి అధ్యక్షునిగా స్థాపన వంటి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు పొందాయి.ఈ సందర్భంగా జల్లి మోహన్ మాట్లాడుతూ..."మన ఊరి దేవాలయ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత..చిలుకానగర్ డివిజన్ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండి పనిచేస్తాను"అని పేర్కొన్నారు.అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి జల్లి మోహన్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ విరాళ ప్రకటనతో స్థానిక ప్రజలు,భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జల్లి మోహన్,కి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడాకారులకు అల్పాహారం,మజ్జిగ పంపిణీ చేసిన బీజేపీ నాయకురాలు

(న్యాయవాది)నల్లుల సంగీత





**బెల్లంపల్లి,మే25(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన క్రీడాకారులకు మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకురాలు,న్యాయవాది నల్లుల సంగీత అల్పాహారం,మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు,క్రీడాభిమానులు,యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నల్లమట్టి తరలింపులో ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులు..

అధికారుల ప్రశ్నించిన నవీన్



**ధన్వాడ,మే25(సూర్యరేఖ)** ధన్వాడ పెద్ద చెరువు నుంచి ఇష్టానుసారంగా నల్ల మట్టిని తరలిస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం లేదని..ఓవర్ లోడ్ తో టిప్పర్ల ద్వారా నల్లమట్టిని తరలిస్తున్నారంటూ ధన్వాడ మండల యువనాయకులు కురువ నవీన్ ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ... ధన్వాడ పెద్ద చెరువు నుంచి నల్లమట్టిని ఓవర్ లోడ్ తో పాటు ఓవర్ స్పీడ్ తో టిప్పర్ల ద్వారా మట్టిని తరలించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.పోలీసు ఉన్నత అధికారులు, ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి ఓవర్ స్పీడు... ఓవర్ లోడును తగ్గించాలని ఆయన కోరారు లేనియెడల ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు అధికారులలే బాధ్యత వహించాలన్నారు.

## కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ లో మంజూరైన పనులకు టెండర్లు ఆహ్వానించాలని

జలమండలి జీఎం కోరిన బిఆర్ఎస్ నేతలు



**ఉప్పల్,మే25(సూర్యరేఖ)** నాచారం డివిజన్ జలమండలి సమస్యలపై సోమవారం ఉప్పల్ జలమండలి కార్యాలయం ప్రజావాణిలో జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ తో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ సమస్యలపై చర్చించడం జరిగింది.ప్రధానంగా శ్రీరాఘవేంద్రనగర్ లో మంచినీటి పైప్ లైన్ల విషయమై కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్లో మంజూరైన రూ.20లక్షలు ఇప్పటికీ టెండర్లు కాకపోవడంపై ఆరా తీశారు.తక్షణమే రూ.20 లక్షలు టెండర్ అయ్యేలా చూడాలని,లేనిపక్షంలో ప్రత్యేకంగా మంజూరు తీసుకురావాలని కోరడం జరిగింది. అలాగే భవానినగర్ వీధి నెంబర్ ఐదులో మిగిలిన డ్రైనేజీ పైప్లైన్లు తక్షణమే వేయించాలని దీనివల్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఆగాయని తెలియజేయడమైనది. సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ పక్కనే ఉన్న డీజిఎం వేణుగోపాల్ తో మాట్లాడి తొందర్లోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,సంఘం యాదగిరి, వైకుంఠం,తదితరులు పాల్గొన్నారు.

# చిలుకనగర్ మాల సంక్షేమ సంఘం భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయించాలి..

పరమేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన

చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్,మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు

**ఉప్పల్,మే25(సూర్యరేఖ)** చిలుకానగర్ మాల సంక్షేమ భవనం అదనపు అంతస్తు నిర్మానానికి నిధులు కేటాయించేలా చొరవ చూపాలని కోరుతూ చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారంమాల సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం భవన విస్తరణ ఆవశ్యకతను ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ పరమేశ్వర్ రెడ్డికి వివరించగా పరమేశ్వర్ రెడ్డి ఈ విషయాన్ని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో భవనం విస్తరణ జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి నిరంతరం చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పరమేశ్వర్ రెడ్డి కృషితో త్వరలోనే మాల సంక్షేమ సంఘం భవనానికి అదనపు అంతస్తు నిర్మానానికి నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు.కాగా సానుకూలంగా స్పందించిన



మందముల పరమేశ్వర్ రెడ్డికి చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్,మాల సంక్షేమ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. కిష్టయ్య,డేవిడ్,మాల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలను రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలి..

జూన్ 2న కొల్చారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా..


తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటన..






**కొల్చారం,మే25(సూర్యరేఖ)**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏ డబ్ల్యూఏ)ఆధ్వర్యంలో సోమవారం కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, కొంగోడుతో పాటు వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు అమలు చేస్తున్న రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానం వలన కూలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఫోటో రాకపోవడం వలన కొద్దీ మంది కూలీలు పౌడర్ డబ్బాలను వెంట తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందనిఅన్నారు. గ్రామాల్లో పని ప్రదేశాల్లో టెంట్,వాటర్,మెడికల్ కిట్ సౌకర్యం లేదని అన్నారు.పని చేసినప్పటికి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.ఎండలో పని చేస్తున్న కూలీలకు చేతులకు బొబ్బలు వస్తున్నాయని అన్నారు.ప్రతి వారం కూలీలకు డబ్బులు రాకపోవడం వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని చట్టంలో ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కఠినమైన విధానాల వలన పనికి హాజరయ్యే కూలీల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతుందని అన్నారు.పని ప్రదేశాలను అధికారులు సందర్శించడం లేదని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయించడంలో కీలకంగా ఉన్న మెట్లకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి పని కల్పించాలని డిమాండ్ చేశారు.గడ్డపార,గంపలు,పారలు ఉచితంగా పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతం వెళ్లి పని చేస్తే రవాణా చార్జీలు చెల్లించాలని చట్టంలో ఉందని అన్నారు.పాత పద్ధతిలోనే నరేగాను కొనసాగించాలని డిమాండ్ చేశారు.దీన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హేచ్చరించారు.ఉపాధి హామీ పథకంలో వస్తున్న సమస్యలు పరిష్కారం చేయాలని,బకాయి వేతనాలు చెల్లించాలని,రెండు సార్లు ఫోటో క్యాప్చర్విధానాన్ని రద్దు చేయాలని,పని ప్రదేశంలో టెంట్,వాటర్,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణి చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 2వ తేదీన కొల్చారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసు,వివిధ గ్రామాల ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి సివి ఆనంద్ విస్తృత తనిఖీలు..





**నాంపల్లి,హైదరాబాద్,మే25(సూర్యరేఖ)** రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.కార్యాలయంలోని అన్ని విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు.దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈతనిఖీల్లో డిజిపి అధికారులకు,సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కార్యాలయం లోని అన్ని విభాగాలు అత్యంత పరిశుభ్రంగా ఉండాలని,విధి నిర్వహణలో మరింత సమర్థతను చాటాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.ఆఫీస్ రూపురేఖలు మార్చేలా గోడలు, అల్మారాలు,టేబుళ్లకు ఒకే విధమైన రంగులు వేయించాలని సూచించారు.కార్యాలయంలో ఎక్కడపడితే అక్కడ ఫైళ్లను ఉంచకుండా,తక్షణమే వాటిని రికార్డు రూమ్‌కు తరలించాలని స్పష్టంగా ఆదేశించారు.అలాగే కాన్ఫరెన్స్ హాల్,ట్రైనింగ్ హాల్ సహా ఇతర గదులను మరింత విశాలంగా మార్చేందుకు వీలుగా డిజైనింగ్ (పునర్నిర్మాణం) చేయాలని సూచిస్తూ,అధికారులతో చర్చించారు.ఈ తనిఖీల్లో డిజిపి సివి.ఆనంద్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్.ఎమ్.భగవత్,డీజీ ఆర్గనైజేషన్,హోంగార్డ్స్ స్వాతి లక్రా,డీజీ టెక్నికల్ సర్వీసెస వి.వి. శ్రీనివాసరావు,డీజీ సీఐడీ చారు సిన్హా,ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి,గజరావు భూపాల్ తదితరులు పాల్గొని తమ తమ విభాగాల పనితీరు, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యకలాపాలను డీజీపీ శ్రీసీవీ ఆనంద్‌కు వివరించారు.

## ధన్వాడలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి..



**ధన్వాడ,మే25(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మరికల్ సిఐకి వినతి పత్రం అందించారు.ధన్వాడలో తరచుగా ప్రమాదాలు జరగడం.అతి వేగంగా వాహనాలు పోతున్నాయని, తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతి పత్రం అందించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి సుధీర్ కుమార్ సత్యనారాయణగౌడ్,శ్రీనివాస్ గౌడ్, శివారెడ్డి,మల్లేష్ గౌడ్ తో పాటుగా పలువురు ఉన్నారు.

## కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ లో మంజూరైన పనులకు టెండర్లు ఆహ్వానించాలని

జలమండలి జిఎం కోరిన బిఆర్ఎస్ నేతలు



**ఉప్పల్,మే25(సూర్యరేఖ)** నాచారం డివిజన్ జలమండలి సమస్యలపై సోమవారం ఉప్పల్ జలమండలి కార్యాలయం ప్రజావాణిలో జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ తో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ సమస్యలపై చర్చించడం జరిగింది.ప్రధానంగా శ్రీరాఘవేంద్రనగర్ లో మంచినీటి పైప్ లైన్ ల విషయమై కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్లో మంజూరైన రూ.20లక్షలు ఇప్పటికీ టెండర్లు కాకపోవడంపై ఆరా తీశారు.తక్షణమే రూ.20 లక్షలు టెండర్ అయ్యేలా చూడాలని,లేనిపక్షంలో ప్రత్యేకంగా మంజూరు తీసుకురావాలని కోరడం జరిగింది. అలాగే భవానినగర్ వీధి నెంబర్ ఐదులో మిగిలిన డ్రైనేజీ పైప్లైన్లు తక్షణమే వేయించాలని,దీనివల్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఆగాయని తెలియజేయడమైనది.సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ పక్కనే ఉన్న డీజిఎం వేణుగోపాల్ తో మాట్లాడి తొందర్లోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,సంఘం యాదగిరి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఫలం ఆశించ కుండా పెద్ద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న విబ్డా..



**నాంపల్లి,హైదరాబాద్,మే25(సూర్యరేఖ)** తాళ్లగడ్డ శివభాగ్ లోని గాయత్రీనగర్ కాలనీలో పెద్ద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న శ్రీవిశ్వకర్మ మెడికల్ ఛారిటబుల్ ట్రస్ట్(విబ్డా)ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ సుందర్,డాక్టర్ భాస్కర చారీ పర్యవేక్షణలో విశ్వబ్రాహ్మణ డాక్టర్స్ సమావేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ శాసనమండలి సభ్యుడు డాక్టర్ దాసోజు శ్రవణ్,అతిధులుగా బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్,తెలంగాణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.నిర్వాహకులు డాక్టర్ అనురాధ వారి కారకమలములచే అతిధులను శాలువాలతో సత్కరించి,పుష్ప గుచ్చములను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంస్థ ద్వారా పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు మరియు మందులను అందజేస్తూ,ప్రముఖ హెల్త్ చెకప్లు,ఉచిత వైద్య శిబిరాలు,సాధారణ వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు

## నెన్నెల్ మండలంలో రైతు సమస్యలపై తహసిల్దార్ కు వినతిపత్రం..



**నెన్నెల్,మే25(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు,నెన్నెల్ మండల బీజేపీ అధ్యక్షుడు అంగల్ శేఖర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు డిమాండ్లు చేశారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని,మాయిశ్చర్ పేరుతో మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని,బస్తాకు రెండు కిలోల అదనపు తూకం తీసుకోవడం నిలిపివేయాలని,కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలను పంపించాలని ,రైతుల వద్ద నుంచి లోడింగ్,అన్‌లోడింగ్ చార్జీలు వసూలు చేయరాదని కోరుతూ మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు శైలేందర్ సింగ్ ఠాకూర్,కోట వంశీ,లింగంపల్లి మహేష్,రత్నం అరుణ్,గట్టు పవన్ కళ్యాణ్,మెండే శశికాంత్ తదితరులు పాల్గొన్నారు..

# నకిలీ పత్తి విత్తనాల విక్రయంపై పోలీసుల దాడి.. నలుగురు అరెస్ట్..

**బెల్లంపల్లి,మే25(సూర్యరేఖ)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల విక్రయానికి పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి సుమారు 30 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయాన్ని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు తాండూర్ సీఐ దేవయ్య పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు.రెచిని గ్రామ శివారులో నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు తాండూర్ ఎస్సై ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోళ్ళపాడు,రెచిని గ్రామాలకు చెందిన గోగర్ల మల్లేష్,ముక్క శ్రీకాంత్,గాండ్ల మహేష్,పిడుగు లక్ష్మణ్‌లను అదుపులోకి తీసుకున్నారు.వీరు ప్రకాశం జిల్లా చిరాలకు చెందిన తిరుమలశెట్టి రామకృష్ణ నుంచి నకిలీ పత్తి విత్తనాలను తెచ్చి రైతులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.ప్రధాన సూత్రధారి తిరుమలశెట్టి రామకృష్ణ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు పంట దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఏసీపీ కిరణ్ కుమార్



హెచ్చరించారు.అలాగే రైతుల ఆరోగ్యంపై, పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉండే అవకాశం ఉందన్నారు.రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలు,ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని,తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ విత్తనాల విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ దేవయ్య,మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ,ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ తొలి వర్ధంతి..

**మందమర్రి,మే25(సూర్యరేఖ)**మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ తొలి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మునీర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన స్మృతికి గౌరవ సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ...ఎండి మునీర్ పాత్రికేయ రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి అని కొనియాడారు.సమాజ సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారని,ప్రజల గొంతుకగా పనిచేసి జర్నలిజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని గుర్తుచేశారు.యువ పాత్రికేయులకు మార్గదర్శిగా నిలిచిన మునీర్ సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.పాత్రికేయ వృత్తిలో నిబద్ధత,నిజాయితీ, సామాజిక బాధ్యత ఎంత ముఖ్యమో తన జీవితంతో చూపించిన వ్యక్తి మునీర్ అని తెలిపారు.ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి పాత్రికేయుడి బాధ్యతగా భావించాలని,సమాజ హితం కోసం నిరంతరం కృషి చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.మునీర్ లేని లోటు జర్నలిస్టు వర్గాలకు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన



అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తుచేసుకున్నారు.వర్ధంతి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఎండి అబ్బాస్,ప్రెస్ క్లబ్ సభ్యులు బొడ్డు మల్లేష్,గాండ్ల సంజీవ్,గజ్జెల రాంచెందర్,సకినాల శంకర్,ఉప్పులేటి నరేష్, శెట్టిపల్లి విజయ్,విత్తనాల శ్రీనివాస్,కడారి శ్రీధర్, బూర్ల రాజ్ కుమార్,మడ్డి వేణుగోపాల్ గౌడ్,అనిల్ భగత్,సంతోష్,సారంగం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ చిల్కానగర్ భవన నిర్మాణ సంక్షేమ సంఘం సమావేశం..

భవననిర్మాణ కూలీలు,తాపీ మేస్త్రీలు సంఘటితంగా ఉండి,అందరి శ్రేయస్సు కోసం పాటుపడాలని తీర్మానం..



**ఉప్పల్,మే25(సూర్యరేఖ)**ఆదర్శ్నగర్,చిల్కానగర్ భవన నిర్మాణ సంక్షేమ సంఘ సమావేశం చిల్కానగర్ బొడ్డురాయి వద్ద సంఘం అధ్యక్షులు జైదు రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం భవన నిర్మాణ కూలీలు,తాపీ మేస్త్రీలు అందరూ సంఘటితంగా ఉండాలని,భవన నిర్మాణ కూలీల శ్రేయస్సు కోసం అందరూ పాటుపడాలని, అదేవిధంగా సంఘ ప్రయోజనాలను సంఘ సభ్యులందరికీ అందే విధంగా చూడాలని సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అదే విధంగా సంఘంలో కొత్త సభ్యత్వం తీసుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని,నూతన సభ్యత నమోదు కోసం భవన నిర్మాణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అయిన షేక్ సలీంని ఫోన్ నెంబర్ 9010620208లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, కోశాధికారి కొంగరి విజయబాబు,సభ్యులు పలమాకుల రాజు,గారపాటి శ్రీనివాస్,జై.పాపారావు, జై.లక్ష్మీనారాయణ,షేక్ మస్తాన్,కోడూరు నాగేశ్వరరావు, మరిపడిగే శంకరయ్య,కోడూరు కృష్ణ, సాధన రాజు,గుర్రాల స్వామి,గువ్వ కృష్ణ,గండి సోమయ్య మొదలగువారు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## ప్రజల పట్ల కాంగ్రెస్ కు లేదు చింత..దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వ్యాట్ వాత..



**నాంపల్లి,హైదరాబాద్,మే25(సూర్యరేఖ)** దేశంలోని ఏ మెట్రో నగరంలో లేని పెట్రోల్,డీసీఎల్ ధరలు హైదరాబాద్ లోనే ఉన్నాయని భారతీయ జనతా పార్టీ గోషామహల్,గోల్కొండ జిల్లాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ప్రక్రియ లీగల్ సెల్ ఇంఛార్జ్ న్యాయవాది ఆదాల ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆదాల ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ...పెట్రోల్ పై 35.20శాతం,డీజిల్ పై 27 శాతం వ్యాటతో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుడి నడ్డివిరుస్తున్నదన్నారు.దేశంలో పెట్రోల్,డీసీఎల్ లపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గినా తెలంగాణాలో కాంగ్రెస్ సర్కార్ వ్యాట్ ఎందుకు తగ్గించడం లేదని ప్రశ్నించారు.దేశంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడంతో సామాన్యులపై తీవ్ర భారం పడుతోందని లీగల్ సెల్ ఇంఛార్జ్ న్యాయవాది ఆదాల ప్రణయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలమీద ప్రేమ ఉంటె పేదోడిపై భారం తగ్గహించాలని హితవు పలికారు.

## కల్లూరు మున్సిపాలిటీలోని మెయిన్ సెంటర్లులో వృద్ధులు పసిపిల్లలు,గోస పట్టించుకోండి



**ఖమ్మం,మే25(సూర్యరేఖ)** మండే ఎండలకు బస్సులు కోసం ఎదురు చూసే సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు .కల్లూరులోని ఎన్ఎస్ పి క్రాస్ రోడ్,సబ్ కలెక్టర్ కార్యాలయం,పాత బస్టాండ్,అంబేద్కర్ నగర్,నిలువనీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో బస్సుషెల్టర్లు ఎండకు వానకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్ షెల్టర్ల నిర్మాణంకు గత మూడు సంవత్సరాల క్రితం నిర్మాణానికి తీర్మానాలు జరిగాయి.కల్లూరు నుంచి ఖమ్మం సత్తుపల్లి తిరువూరు మధిర ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు పాట్లు గమనించి వారి సౌకర్యార్థము బస్సు షెల్టర్లు నిర్మించేందుకు తీర్మానాలు జరిగాయి. ప్రస్తుతం బస్సు షెల్టర్లు నిర్మాణాలు నిర్మించేందుకు నిధులు కొరతతో వెనకాడినట్లు తెలియవచ్చింది. ప్రస్తుతం షెల్టర్లు లేనందున చెట్లు నీడే దిక్కు అంటూ బస్సు వచ్చేవరకు ఉంటున్నారు.ప్రయాణికులు ఇబ్బందులను గమనించి ఆర్ అండ్ బి నేషనల్ హైవే వారు గమనించి ప్రయాణికుల అవసరాల నిమిత్తం బస్సు షెల్టర్లను నిర్మించాలని ఆయా శాఖల అధికారులను ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

## ఉప్పల్‌కు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ రావాలి..

హెచ్ఎండిఏ బాగాయత్‌లో స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు పరమేశ్వర్ రెడ్డి వినతి



**ఉప్పల్,మే25(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ని కలిసి ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కోసం హెచ్ఎండిఏ బాగాయత్‌లో స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఉప్పల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ఉప్పల్ బాగాయత్‌లో ఎంఎంసి భవనం కోసం 10ఎకరాల స్థలం ఇచ్చారు.భవనం నిర్మాణం కోసం రూ.100 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.అదే విధంగా ఉప్పల్‌లో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అవసరం ఉంది.ఇక్కడి పేద,మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ కోసం దూరం వెళ్లాల్సి వస్తోంది.హెచ్ఎండిఏ బాగాయత్‌లో ప్రభుత్వ భూమి అందుబా టులో ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్‌లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారు.కావున డిగ్రీ కాలేజ్ కోసం వెంటనే స్థలం కేటాయించి,ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ ని కోరడం జరిగింది" అని తెలిపారు.సీఎం రేవంత్ హామీ మేరకు ఉప్పల్‌ను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతామని పరమేశ్వర్ రెడ్డి అన్నారు.

## ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ప్రముఖుల సందడి..



**బెల్లంపల్లి,మే25(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని పెద్దనపల్లి గ్రామంలో నిర్వహించిన ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత క్రీడలను అభివృద్ధి చేసుకుంటూ క్రమశిక్షణ,ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.క్రీడలు శారీరక,మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి,మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి రమేష్, కౌన్సిలర్లు డీకొండ రాజలింగు,పద్మ,కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాథరస్వామి,కంకటి శ్రీనివాస్,ప్రదీప్,బిజెపి నాయకురాలు నల్లుల సంగీత అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి,టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఉల్లాసబరితంగా సాగిన వేసవి శిక్షణ శిబిరం..






**కామారెడ్డి,మే25(సూర్యరేఖ)** మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శపాఠశాల సదాశివ్ నగర్ లో వేసవి శిక్షణ శిబిరం ఈనెల 11మే 26నుంచి ప్రారంభమై 25మే 2026వరకు కొనసాగింది.ఈ15 రోజులపాటు విద్యార్థులకు కంప్యూటర్,గేమ్స్,పెయింటింగ్ మరియు గణితం వంటి అంశాలలొ శిక్షణను ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమం వల్ల విద్యార్థులు తమ వేసవి సమయాన్ని వృధా చేయకుండా వినియోగించుకొని వివిధ అంశాల్లో నైపుణ్యాన్ని సంపాదించుకున్నారు. అట్లాగే దీనివల్ల విద్యార్థులు మొబైల్ వంటి వాటికి దూరంగా ఉండటానికి ఏంతో తోడ్పడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి యెసెఫ్ మాట్లాడుతూ...పిల్లలు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఈ శిక్షణా సహకరించింది అని అన్నారు.ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది అన్నారు ఈ శిక్షణా శిబిరం పిల్లలకు జనరల్ అకాడమీకి అదనంగా దీన్ని నిర్వహించడం వల్ల పిల్లలు తమకున్న పరిజ్ఞానంకి తోడుగా మరి కొంత పరిజ్ఞానం సంపాదించుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు విద్యార్థులు మాట్లాడుతూ...మాకు చెస్ ఆడడం తెలవదని,ఇక్కడికి వచ్చిన తర్వాత చెస్ లో రాజు,మంత్రి,సైన్యం ,ఏనుగు,గుర్రం వంటి ఉంటాయని వాటిని,ఎలా మూవ్ చేయాలో తెలుసుకున్నామని తెలిపారు.అలాగే కంప్యూటర్ లో పెయింటింగ్ చేయడం, టేబుల్స్ క్రియేషన్,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం వంటివి ఈ శిక్షణ శిబిరంలో నేర్చుకున్నామని తెలియజేశారు. గణితంలో ప్రాథమిక విషయాలపైన మరొక్కసారి పునుచ్ఛరణ చేసుకోవడానికి వీలుపడిందన్నారు. డ్రాయింగ్ చాలా సులువుగా ఎలా వేయాలో అర్థమైందా అని అన్నారు.వేసవి శిక్షణ శిబిరాన్ని న్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో రాజీ లేదు..






నాణ్యమైన వైద్య సేవల కోసం సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలి..

ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ

ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్‌లో ఘనంగా మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్షా సమావేశాలు..

**మందమర్రి,మే25(సూర్యరేఖ)** సింగరేణి కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక,నాణ్యమైన వైద్య సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు.సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బుద్ధ ప్రకాష్ జ్యోతి సూచన మేరకు సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్షా సమావేశాలలో భాగంగా సోమవారం మందమర్రి ఏరియాలోని ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్‌లో వైద్యులు,పారామెడికల్ సిబ్బంది,పరిపాలనా ఉద్యోగులతో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాలకు ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో వివిధ విభాగాల అధికారులు హాజరై ఆసుపత్రి పనితీరు,సేవల విస్తరణ,రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కార్మికుల ఆరోగ్య రక్షణ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, వైద్య సేవల నాణ్యత పెంపుపై ప్రతి ఉద్యోగి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లోనూ వైద్యులు,నర్సింగ్ సిబ్బంది అప్రమత్తంగా స్పందిస్తూ ప్రాణాలను కాపాడుతున్న తీరు అభినందనీయమన్నారు.సిబ్బంది అందరూ సేవాభావంతో పనిచేస్తూ ఆసుపత్రిని సంస్థలోనే ఆదర్శవంతమైన వైద్య కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా పరిశుభ్రమైన పని వాతావరణం,రోగుల భద్రత,వైద్య సేవల నాణ్యత, మందుల అందుబాటు,ఉద్యోగుల సంక్షేమ పథకాల అమలు,ఆర్థిక వ్యవహారాలు,సిబ్బంది సమన్వయం వంటి అంశాలపై అధికారులు ఉద్యోగులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్,డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సీఎంఓ మధుకుమార్,ఐఈడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, వైద్యులు,పారామెడికల్ సిబ్బంది,పరిపాలనా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి..

సర్పంచ్ మల్లికంటి వసుమతి యాకన్న

అనేపురం గ్రామంలో సమాఖ్యభవన నిర్మాణానికి భూమిపూజ..




**మరిపెడ,మే25 (సూర్యరేఖ)** మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని సర్పంచ్ మల్లికంటి వసుమతి యాకన్న అన్నారు.సోమవారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.10లక్షలతో నిర్మించనున్న సమాఖ్య భవన (వీవోఏ)నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి యాకన్న మాట్లాడుతూ...ప్రతి మహిళా సంఘం బలోపేతం కావడం ద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.ప్రతి గ్రామంలో గ్రామ సమాఖ్య భవనాలు నిర్మించి మహిళ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు.మహిళల ఆర్థిక,సామాజిక పురోగతికి మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని,వాటిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు.మహిళా సంఘాలు ఆర్థికంగా వృద్ధి చెందడానికి,సమావేశాలు,శిక్షణ కోసం వీవోఏ భవనాలు ఎంతోగానే ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.గ్రామ మహిళ సమాఖ్యభవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వరూప,వార్డు సభ్యులు తూళ్ల భాష,దామెర్ల పూజ,మంద మహేష్,తాండ వీరేందర్,పఠాన్ షాహిన్,కొంద్ర యాకన్న,సిసి నర్సయ్య,సిఏ తలకొండ నరేష్,వీఓ అధ్యక్షురాలు సుభద్ర,కాంగ్రెస్ నాయకుడు పటాన్ మక్బుల్ ఖాన్,మహిళల సంఘాల సభ్యులు, మహిళలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కబీర్ కోహినూర్ సమ్మాన్‌కు విద్యాసాగర్ జామి ప్రసాదరావు ఎంపిక..




**మందమర్రి,మే25(సూర్యరేఖ)** పట్టణంలోని కళ్యాణిఖని సింగరేణి కాలరీస్ పాఠశాలలో సీనియర్ హిందీ పండితులుగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక “కబీర్ కోహినూర్ సమ్మాన్”అవార్డు లభించింది.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అఖిల్ భారతీయ కబీర్ మఠం సద్గురు కబీర్ ఆశ్రమ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 629వ కబీర్ జయంతి మహోత్సవంలో ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.జూన్ 28,29తేదీలలో నిర్వహించనున్న మహోత్సవ కార్యక్రమంలో హిందీ సాహిత్య రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి“5వ జాతీయ కబీర్ కోహినూర్ సమ్మాన్”కు ఎంపిక చేసినట్లు తెలిపారు.సాహిత్య, విద్యా రంగాలలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యాసాగర్ జామి ప్రసాదరావు సంపాదకత్వంలో వెలువడిన పలు పుస్తకాలను కూడా మహోత్సవ వేదికపై ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.విద్యా,సామాజిక చైతన్యానికి దోహదపడే అంశాలతో ఆయన రచనలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు,సాహితీ ప్రముఖులు, స్నేహితులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



## చర్లపల్లి కార్యదర్శిపై ఎంపీఈవో గరం గరం..

మురుగు కాలువ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలి..



**ధన్వాడ,మే25(సూర్యరేఖ)**ఇన్ని నెలలైంది..ఎన్నోసార్లు ఫిర్యాదు చేశారు.కనీసం సమస్యను పరిష్కరించకపోతే ఎలా...గీ చిన్న సమస్య కలెక్టర్ దృష్టికి పోతే ఇక మనం ఏం పని చేస్తున్నట్టు నీ పనితీరు మారలంటూ చర్లపల్లి గ్రామ కార్యదర్శిపై ఎంపీఈవో వెంకటేశ్వరరెడ్డి గరంగరమయ్యారు.చర్లపల్లిలో గత కొన్ని నెలల నుంచి ఓమోరి సమస్య తీవ్రంగా ఉంది.మురుగు కాలువ పైన ఇంటి నిర్మాణం చేపట్టారంటూ స్థానికంగా ఉన్న బొంబాయి రాములు అనే వ్యక్తి ఇటీవల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సమస్యపై పలుమార్లు గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులకు విన్నవించారు కానీ సమస్య తీరలేదు.దీంతో కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో సోమవారం ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.వారం రోజుల్లో ఇక్కడున్న మురికి కాలువ సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ కార్యదర్శికి ఆదేశించారు .నీ పని తీరుపై గ్రామంలో విమర్శలు వస్తున్నాయని,పద్ధతి మార్చుకోవా లని లేనియెడల చర్యలు తప్పవంటూ ఎంపీఈఓ హెచ్చరించారు. పంచాయతీ కార్యాలయంలో రిజిస్టర్లను పరిశీలించారు.


## ప్రభుత్వం అండగా ఉంటుందని తహసీల్దార్ కృష్ణ హామీ..



పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రైతులు.. బెల్లంపల్లి నియోజకవర్గంలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ కృష్ణ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు.ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దీంతో రైతులు శాంతించారు.అయితే రైతులు మాత్రం తమకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి పంట నష్టపోతుందని,ఆ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు,నీడ వంటి కనీస సౌకర్యాలు కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని అధికారులు చెబుతున్నప్పటికీ,తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు లభిస్తుందో చూడాలని రైతులు పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు బాధ్యత నాది..

ఎమ్మెల్యే కె.వి.ఆర్.




**కామారెడ్డి,మే25(సూర్యరేఖ)** జూన్ 5వ తేదీ లోపు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత నాది అని కామారెడ్డి శాసనసభ్యులు కటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు రైతులవ్వరు అధైర్య పడకుండా ఉండాలని రైతులకు పిలుపునిచ్చారు రైస్ మిల్లుల యజమానులతో సంబంధిత అధికారులతో ఇప్పటికే మాట్లాడానని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు ఎట్టి పరిస్థితిలోనూ జూన్ 5వ తేదీ లోపు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేపిస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.రైతులందరికీ మాట ఇస్తున్న..నేను మాట ఇస్తే తప్పే మనిషిని కాను అని రమణారెడ్డి అన్నారు.రైతు సోదరులు ఎవరు అధైర్యపడవద్దని,ధర్నాలు చేయవద్దని ఏ సమస్య వచ్చినా క్యాంప్ ఆఫీస్ ఫోన్ నెంబర్ 9000133131 ఫోన్ చేయాలని,అరగంటలో మీ సమస్య తీరుస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

## నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి షబ్బీర్ అలీ..



**కామారెడ్డి,మే25(సూర్యరేఖ)**నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి షబ్బీర్ అలీ అని మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ అన్నారు.మాచారెడ్డి మండల అక్కాపూర్ గ్రామంలో యుగేందర్ ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో పాల్గొన్న మండల అధ్యక్షులు మలోత్ నౌసిలాల్ నాయక్ గృహప్రవేశంలో ముందుగా రిబ్బిన్ కట్ చేసి యుగేందర్ కు వారి కుటుంబ సభ్యులకు కొత్తబట్టలు పెట్టి ఆశీర్వదించారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు లేని వారికి నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కలను సహకారం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద బతుకులు మార్చిన ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాంచంద్రం,ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్,గ్రామ అధ్యక్షులు రాజాలింగం,బన్సీలాల్, మండల ఉపాధ్యక్షుడు బట్టదేవయ్య, భూమయ్య,నారాయణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ పెరగడంతో సామాన్యుడిపై భారం. ఇలియాస్ అలీ..



**కామారెడ్డి,మే25(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం పెట్రోలు,డీజిల్ రేట్లు పెంచుతూ పోతుంటే సామాన్యులపై భారం పడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు ఇలియాస్ ఆలి అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. తమిళనాడు, కేరళ,పశ్చిమబెంగాల్,అస్సాం రాష్ట్రా ల్లో ఎన్నికలు పూర్తికాగానే పెట్రోలు, డీజీలు రేట్లు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.కామారెడ్డి నియోజ కవర్గంలో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సింగరేణి కార్మికుల పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం..

జీఎం ఎన్.రాధాకృష్ణ


ముగిసిన వేసవి క్రీడా శిబిరం





**మందమర్రి,మే25 (సూర్యరేఖ)**సింగరేణి కార్మికుల పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యమని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ స్పష్టం చేశారు.సింగరేణి మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది.25 రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు.ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు,బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి,క్రమశిక్షణ,శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.గత నెల 4న ప్రారంభమైన ఈ శిక్షణా శిబిరంలో మందమర్రి ఏరియా పరిధిలోని నాలుగు కేంద్రాల్లో మొత్తం 160 మంది విద్యార్థులకు వివిధ క్రీడల్లో శిక్షణ అందించారు.మందమర్రి సింగరేణి హైస్కూల్ మైదానంలో వాలీబాల్,ఫుట్‌బాల్ క్రీడల్లో 45మందికి, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్‌లో 45మందికి,సోమగూడెం భరత్ కాలనీ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్,వాలీబాల్‌లో45మందికి, బెల్లంపల్లి ఏఎంసీ--02 గ్రౌండ్‌లో ఫుట్‌బాల్‌లో 25 మందికి నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్,సీనియర్ ఆఫీసర్ కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ,జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర అధికారులు,యూనియన్ ప్రతినిధులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఎల్ఓసి అందజేత..




**నిజాంపేట,మే25(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణకు అనారోగ్య రీత్యా కార్పొరేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్లడం జరిగింది.కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున వైద్య సౌకర్యాల కొరకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో రూ.2 లక్షల ఎల్ఓసిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరుపేదలకు వైద్య సౌకర్యాలు కొరకై స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి లక్ష్మగౌడ్,లింగంగౌడ్, శ్రీనివాస్, నర్సాగౌడ్, ఎండి సలీం,కృష్ణగౌడ్,యాదవరెడ్డి,రమేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## 99రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా మహిళల వారోత్సవాలు..



**కొల్చారం,మే25(సూర్యరేఖ)** మండల కేంద్రమైన కొల్చారంలో 99రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా సోమవారం మహిళల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కొల్చారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కిశోర బాలికలకు,తల్లులకు పోషకాహారం గురించి అవగాహన ల్పించారు.గర్భిణీలకు హిమోగ్లోబిన్ టెస్టుల గురించి అవగాహన కల్పించారు.తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కల ఆహారపదార్థాలను తయారు చేసి వారికి చూపించుట జరిగింది.ఇందులో హెల్త్ సిబ్బంది హెల్త్ సూపెర్వైసోర్ మార్త,సెర్ఫ్,ఐసిడిఎస్ సువర్వైసోర్ జయంతి,అంగన్వాడీ టీచర్స్,ఉమెన్స్ హబ్ కవిత, తల్లులు,కిషోర బాలికలు,ఆశ,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,మే25 ( సూర్యరేఖ)** మహిళ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వారోత్సవాలలో పోషకాహార అవగాహన,ఎగ్జిబిషన్ కార్యక్రమాలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలు,గర్భిణీలు,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని,ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలని తెలిపారు.ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు,మిల్లెట్స్ ఆధారిత ఆహార పదార్థాలు,పోషకాహార వంటకాలు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.గర్భిణీలు,బాలింతలకు గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం,రక్తహీనత నివారణ,సమతుల్య ఆహారం,ఆహార వైవిధ్యం,జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు,గర్భిణీలు,బాలింతలు,మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు..



**నిజాంపేట,మే25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పీఎంశ్రీ హైస్కూల్ లో సోమవారం గత 15రోజుల నుండి ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాలు విజయవంతంగా ముగిసాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల 11నుండి 25వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించామని ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు అల్లికలు,యోగ,క్రికెట్, వాలీబాల్,చెస్,క్యారం బోర్డ్,తోపాటు ఇండోర్స్ గేమ్స్ తో పాటు స్నాక్స్ అందించామని ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్,ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,ఉపాధ్యాయులు మహేందర్, వెంకటస్వామి,పిటి ప్రవీణ్,ప్రణయ్,సిఆర్పి రాజు,వార్డు సభ్యులు బండారి ఎల్లం,దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు ఎగిరిపడ్డ రేకులు..

**నిజాంపేట,మే25(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్(కె)గ్రామంలో అర్ధరాత్రి వీచిన ఈదురుగాలులకు వైకుంఠధామం (స్మశానవాటిక)లోని మూత్రశాల గది రేకులు లేచి కిందపడి పూర్తిగా దెబ్బతిన్నాయి.గాలుల తీవ్రతకు అక్కడక్కడా స్తంభాలు కూడా నేలకొరిగాయి. సోమవారం ఉదయం గ్రామ సర్పంచ్,పాలకవర్గ సభ్యులు స్మశాన వాటికను సందర్శించి పరిశీలించారు.దెబ్బతిన్న పాత రేకులను తొలగించి, వెంటనే అక్కడ కొత్త రేకులు వేయిస్తామని సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి తెలిపారు.



## కొనుగోలు కేంద్రాలలో ఎక్కడి వడ్ల కుప్పలు అక్కడే.!

గత వారం రోజుల నుండి కొనుగోలు కేంద్రాలను సందర్శించని ఇంచార్జ్ సీఈవో..

నెల రోజులనుండి వడ్ల కాంటలు అవుతలేవని రైతుల ఆందోళన..



**నిజాంపేట,మే25(సూర్యరేఖ)** మండలం కల్వకుంట,రజాక్‌పల్లి, సొసైటీ కొనుగోలు కేంద్రంలో కాంటాలు కాకపోవడంతో వడ్ల కుప్పలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయి.ధాన్యం తెచ్చి45 రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్,సీఈవో గత 20రోజుల నుండి సెంటర్ వైపు వచ్చిన దాఖలాలే లేవని,తమ గోడు వినేవారే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల నుండి కాంటా చేసుకొని రైస్ మిల్లులకు లారీలో తరలించిన ధాన్యం తక్కువ వస్తున్నాయని రైతుల భయభ్రాంతులకు గురి చేసి వారిని డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.నెలల నుండి రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి కుప్పలు పోసి తిప్పలు పడుతున్న ఎవరు పట్టించుకున్న పాపనా పోలేదు.ఈ అకాల వర్షాలకు వడ్లు ఎక్కడ తడిసిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వ అధికారులకు వేడుకుంటున్నారు.

**రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా.!**

**బజార్ రంజిత్ గౌడ్..**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిజాంపేట**

కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కాంటలు సరిగా కాక వడ్ల కుప్పలు ఎక్కడబడితే అక్కడ నిల్వచేసి రైతులు ఇబ్బందులు గురవుతుంటే సగటు రైతు బాధ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కనిపించడం లేదా.! కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు గడిచినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారనే దానికి ఒక నిదర్శమని చెప్పొచ్చు..రోహిణి కార్తి ప్రారంభమై రైతులు వర్షాకాలం పంటలకు సాగు చేసే సమయానికి కూడా వడ్ల కాంటలు కాకపోవడంలో అంతర్యం ఏమిటో అని ప్రశ్నించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి..





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే25(సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి.రాములు,లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పొగాకు బుచ్చిబాబు తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టి కొంతమేర చేసి అనివార్య కారణాలతో నిలిపివేయడం జరిగిందని,నిర్మాణ గడువును పొడిగిస్తూ అనుమతి పత్రం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం ఒర్రెగడ్డ ప్రాంతానికి చెందిన బర్ల సుగుణ తన భర్తకు చెందిన ఆస్తిని ఆయన మరణానంతరం పెద్ద కుమారుడు తన పేరిట మార్పు చేసుకునేందుకు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ క్రమంలో ఆస్తి మార్పిడిపై విచారణ జరిపి తమను రక్షించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ మండలం సింగాపూర్ కు చెందిన సల్లూరి పోశమ్మ తన భర్త పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆయన మరణించారని అట్టి ఇంటిని తనకు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన మద్దెల గట్టయ్య తనకు గుడిపేట శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు అయిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బొల్లం సుజాత తాను ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఎల్ 1జాబితాలో ఉండి ఫేజ్ 1, 2జాబితాలో పేరు రాలేదని,ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ కు చెందిన గెరిక దుర్గ తాము పూల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని,రెండు పడక గదుల ఇండ్లలో లక్కీ డ్రా పద్ధతిన ఇల్లు వచ్చిందని,సర్వే చేసి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ తన భర్త చనిపోయాడని,పిల్లల పోషణ కొరకు తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణి కార్యక్రమంలో 91 దరఖాస్తులు వచ్చాయని,ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సకాలంలో అర్హులకు న్యాయం..

కళ్యాణలక్ష్మి పేదింటి బిడ్డలకు ఆసరా..

ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్





**మరిపెడ,మే25(సూర్యరేఖ)** అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పేదలను పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో ప్రభుత్వం నుంచి మంజూరైన 78కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం తహశీల్దార్ కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గడచిన రెండున్నర ఏళ్ళుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు సకాలంలో సంక్షేమాలు అందిస్తూ,గ్రామాల అభివృద్ధికి తోడ్పాటున అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసిన,రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న పేద ప్రజలకు అన్యాయం జరగకూడదు అన్న సంకల్పంతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,ఉచిత బస్సు,200యూనిట్ల కరెంటు,వడ్డీ లేని రుణాలు ఇలా పేద ప్రజలకు ఎన్నో విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇప్పటివరకు మరిపెడ మండలంలో సుమారు రూ.6.36 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం జరిగిందని,భవిష్యత్తులో నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. అంతేకాకుండా సుమారు పది లక్షల కొత్త రేషన్ కార్డులు అందించామని,రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక డోర్నకల్ నియోజకవర్గానికి రూ.500 కోట్ల అభివృద్ధి పనులను మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా అభివృద్ధి పనులను చేసుకుంటూ సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రవినాయక్,పానుగోత్ రాంలాల్,గంధసిరి అంబరీష,షేక్ అఫ్జల్,సురబోయిన ఉప్పలయ్య,మెంచు అశోక్,కుడితి నరసింహారెడ్డి, లక్ష్మ తండా సర్పంచ్ బానోత్ కర్ణ,చిల్లంచర్ల ఉప సర్పంచ్ అనిల్,నాయకులు గుండగాని వేణు, రామ సహాయం రఘునందన్ రెడ్డి,బోడ రవి,బానోత్ రమేష్,అజ్మీరా వీరన్న,లక్ష్మణ్,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఆర్ఐ శరత్ చంద్ర,ఎంపీఓ సోమ్లాల్,నాయక్,నాయకులు,కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.37.5 కోట్లతో హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు సుందరీ కరణ పనులు ప్రారంభం..

అలుగు కూల్చివేత పనులను పర్యవేక్షించిన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,మే25(సూర్యరేఖ)**హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు రూ .37.5 కోట్ల వేగంతో సుందరీకరణ పనులలో భాగంగా సోమవారం చెరువు అలుగును తొలగించారు.అలుగు కూల్చివేత పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు,కాలనీ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.దీంతో చెరువులోని నీరు బయటికి వెళ్లి చెరువు తొందర్లోనే ఖాళీ అవుతుందని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు .చెరువు ఖాళీ అవడం సుందరీకరణ పనులు ప్రారంభం అవడం పట్ల నాచారం డివిజన్ లోని అన్ని కాలనీల ప్రతినిధులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తొందర్లోనే పటేల్ కుంట చెరువు కూడా సుందరీ కరణ పనులు ప్రారంభించేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, హెచ్ఎంటి నగర్,బాపూజీ నగర్,సరస్వతీనగర్, ఇందిరానగర్,శ్రీరాఘవేంద్రనగర్, రాఘవేంద్రనగర్ అన్నపూర్ణకాలనీ తదితరకాలనీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలి దుమారా బీభత్సానికి పైకప్పులు ఎగిరి సుమారు 200 మీటర్ల దూరంలో పడిపోయాయి..

వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ ధరావత్ మోహన్ నాయక్,కౌన్సిలర్లు








**ఖమ్మం,మే25(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం అకాల గాలి దుమారంతో,కల్లూరులో కొన్ని ప్రాంతాలలో ఇల్లుపై కప్పులు,రేకులు లేచిపోవడం, వర్షానికి కొన్ని కుటుంబాలు వీధిన పడ్డాయి.విషయం తెలుసుకున్న కల్లూరు మున్సిపాల్ చైర్మన్ హటాహుటిన కొన్ని ప్రాంతాల్లో సందర్శించటం జరిగింది.పోలీస్ స్టేషన్ పరిషత్ గోపాలకుంటలో గాలి దుమారానికిపై కప్పులు లెగిసి సుమారు 100,200 మీటర్ల దూరంలో పడిపోవటం చూసి,ఇంట్లో వస్తువులు,బట్టలు, బియ్యం, టీవీలు తడిచిపోవటంతో చిన్న పిల్లలు,వృద్ధులు ఉన్న ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి.వారిని చూసి చెల్లించి పోయిన మున్సిపల్ చైర్మన్ మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,కల్లూరు 16వ వార్డు కౌన్సిలరు,ఉబ్బన రాంబాబు,శ్రీలం కృష్ణరెడ్డి, యాస శ్రీకాంత్,ఆర్ఎంపి కిషోర్,తోట సుబ్బారావు, మున్సిపల్ సిబ్బంది,పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు

## డిఎంఎఫ్టీ నిధులు కాంగ్రెస్ నాయకుల ఇష్టారాజ్యంగా మారాయి..

బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్




**కాసిపేట,మే25(సూర్యరేఖ)** కాసిపేట మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డిఎంఎఫ్టీ) నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని,నాసిరకం పనులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కాసిపేట ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాసిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 2వ వార్డులో కోట సారంగం ఇంటి నుంచి రత్నంకుమార్ ఇంటి వరకు ఉన్న సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజలు నడవలేని స్థితికి చేరుకుందని తెలిపారు.ఈ ప్రాంతానికి డి ఎంఎఫ్టీ నిధుల కింద కొత్త సీసీ రోడ్డు మంజూరు అయినప్పటికీ,పాత రోడ్డు తొలగించకుండా దాని పైనే కొత్త రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడన్నారు.స్థానిక ప్రజలు పాత రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాలని కోరగా,కాంట్రాక్టర్,స్థానిక కాంగ్రెస్ నాయకుడు దురుసుగా ప్రవర్తిస్తూ “ఇలా అయితే ఈ రోడ్డు పనులను వేరే చోటుకు తరలిస్తాం”అంటూ బెదిరింపులకు దిగారని ఆరోపించారు.అనంతరం ప్రజలకు మంజూరైన రోడ్డును మరో ప్రాంతానికి తరలించారని తెలిపారు.ప్రజల అవసరాలను పక్కనబెట్టి కమిషన్ల కోసమే పనులు చేస్తున్నారని, నాణ్యమైన ఇసుక,సిమెంట్ ఉపయోగించకుండా పనులు చేపడుతున్న కారణంగా ఇటీవల సండ్రపాడు గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు కొన్ని నెలలకే పూర్తిగా దెబ్బతిందన్నారు.కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్లు కలిసి “మీకింత-మాకింత” అన్నట్టుగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మంజూరైన ప్రాంతంలోనే నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అవినీతి,నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నగరారపు ప్రసన్న కుమార్,మండల సభ్యులు నాగరాజ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత..






రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**మంచిర్యాల,మే25(సూర్యరేఖ)** రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం చేపట్టిన మహిళ వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ధనసరి అనసూయ (సీతక్క),ఇతర మంత్రులు,ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మహిళ సంఘాల సభ్యులు,మహిళలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ...మహిళల ఆర్థిక అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.మహిళలు ఆత్మస్థర్యంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం వివిధ వ్యాపార రంగాలలో మరియు మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని,సోలార్ ప్లాంట్లు, ఆర్ టి సి బస్సులు,పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి వ్యాపారాలను సైతం మహిళలు నిర్వహించేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇండియన్ ఆయిల్,భారత్ పెట్రోలియం,రిలయన్స్ వంటి పెట్రో సంస్థల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక లబ్ధి జరిగేలా పెట్రోల్ బంకుల నిర్వహణకు చర్యలు చేపట్టడంతో పాటు ఆర్టిసి సంస్థకు అద్దె బస్సుల ఒప్పందంతో అదనపు ఆదాయం పొందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాలను 5 లక్షల రూపాయల నుండి 10లక్షల రూపాయలకు పెంచి దాదాపు 60 వేల 471 కోట్ల రూపాయలు అందించడం జరుగుతుందని,వడ్డీ లేని రుణ సదుపాయం ద్వారా స్వయం సహాయక సంఘాలకు 1వేయి 390 కోట్ల రూపాయలు అందించి వ్యాపార అభివృద్ధికి దోహదపడటం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 8వేల 500 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి,లారీలు, హమాలీల సమస్య లేకుండా రైతు సంక్షేమంలో భాగంగా చర్యలు తీసుకుంటున్నామని,ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాలకు భవిష్యత్తులో రైస్ మిల్లుల స్థాపన, నిర్వహణకు మహిళ సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా శక్తి సూపర్ బజార్ ల ఏర్పాటుకు ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని,నిత్యవసర సరుకులు, అత్యవసరాలు అన్ని సూపర్ బజార్ లో అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని,అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను మహిళా సంఘాలకు నామమాత్రపు అద్దె ప్రాతిపదికన కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, స్వయం సహాయక సంఘాల సభ్యులు,మహిళా సమాఖ్య సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి సమాఖ్య భవనం కీలకం..

మహిళా సంఘాల బలోపేతానికి సమాఖ్య భవనం కీలకం..

నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు..

నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం..

రూ.10లక్షలతో వీవోఏ భవన నిర్మాణానికి భూమిపూజ..



**మరిపెడ,మే25(సూర్యరేఖ)** మహిళా సంఘాల బలోపేతానికి సమాఖ్య భవనం కీలకంగా మారుతుందని సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సమాఖ్య భవన (వీవోఏ)నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తొట్టి గౌతం మాట్లాడుతూ...గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు,స్వయం సహాయక సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు,గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి,తమ సమస్యలను చర్చించి పరిష్కరించు కునేందుకు మహిళా సంఘాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.భవన నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామానికి మరింత ఉపయోగకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాలు ప్రజా ప్రభుత్వం నిర్మించనున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి తన వంతు కృషి చేస్తానన్నారు.గ్రామ మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ కు,సహకరించిన ఏపిఎం అలివేలు మంగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మౌనిక, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,సీసీ మల్లేష్ నర్సయ్య,విఓ అధ్యక్షురాలు, మహిళల సంఘాల సభ్యులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక స్వావలంబన దిశగా మహిళల అడుగులు..

రామాయంపేటలో మెప్మా మహిళా వారోత్సవం...

రుణాలు,ఉపాధి అవకాశాలపై విస్తృత అవగాహన.



**రామాయంపేట,మే25(సూర్యరేఖ)** "ఇంటి గడప దాటిన మహిళ...ఇప్పుడు ఆర్థిక వ్యవస్థను నడిపించే శక్తిగా ఎదగాలి"అనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన మహిళా సాధికారత కార్యక్రమాలు రామాయంపేటలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.స్వయం సహాయక సంఘాల బలోపేతం నుంచి చిరు వ్యాపారాల ప్రోత్సాహం వరకు మహిళలను ఆర్థిక స్వావలంబన వైపు నడిపించే లక్ష్యంతో నిర్వహించిన మెప్మా జనరల్ బాడీ సమావేశం మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపింది.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), మెదక్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న"ప్రజాపాలన ప్రగతి"ప్రణాళికలో భాగంగా మే 25నుంచి 30వరకు అన్ని మున్సిపాలిటీలలో మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా సోమవారం రామాయంపేట పురపాలక సంఘంలో మహిళా సంక్షేమ వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టణ సమైక్య స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక జనరల్ బాడీ సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులతో ఉపాధి అవకాశాల విస్తరణ,స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళల ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద వ్యక్తిగత రుణాలు,స్త్రీనిధి రుణాలు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు,పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు రుణాల మంజూరు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.జిల్లా మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, టీఎంసీ సునీత ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామాయంపేట మెప్మా రిసోర్స్ పర్సన్లు మర్కు లావణ్య,రజిత, వసంత,శ్రీలత (టీఎల్ఎఫ్ ఆర్పీ), రూప,స్వాతి, స్రవంతి,విజయశ్రీ,రోహిణి,లావణ్య,కవిత,తరంగిణి, ఆర్ .స్రవంతి, బాల్ల లక్ష్మి,ఓబీలు,మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రభుత్వ ఉద్యోగిపై దాడి కేసులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ అరెస్ట్..

14 రోజుల రిమాండ్



**నాంపల్లి,హైదరాబాద్,మే25(సూర్యరేఖ)** ఆదివారం సాయంత్రం ఆయన తన సిబ్బంది హెచ్.జి వై.కుమార్,అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,కు చెందిన ఇతర సిబ్బందితో కలిసి జి.పి.ఓ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారని,ఆ తనిఖీల సమయంలో ఇద్దరు వ్యక్తులు మరియు ఒక పెంపుడు జంతువుతో వెళ్తున్న టి.జి 09బిఏ1958 రిజిస్ట్రేషన్ నంబర్ గల హోండా సిబి 350 మోటార్ సైకిల్,ను నిలిపివేశారు.వాహనం నడుపుతున్న వ్యక్తి,వెనుక కూర్చున్న వ్యక్తి ఇద్దరూ హెల్మెట్ ధరించలేదని పోలీస్ లు గమనించి,చట్టం ప్రకారం,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు గాను ఈ-చలాన్ జారీ చేయడం కోసం డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర సంబంధిత పత్రాలను చూపించాల్సిందిగా ట్రాఫిక్ అధికారులు వారిని కోరారు.ఆ సమయంలో,సదరు వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి అత్యంత అహంకారంగా,దూకుడుగా ప్రవర్తించి,హెచ్.జి వై.కుమార్ పై దాడి చేసి,అబిడ్స్ పి.ఎస్ ట్రాఫిక్ సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించి,బహిరంగ ప్రదేశంలో న్యూసెన్స్ సృష్టించి,నష్టం కలిగించాడం జరిగిందని అబిడ్స్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఫిర్యాదును దాఖలు చేశారు.ఈ ఘటనలో నిందితుడు పసుపుల యశ్వంత్ (26)సాఫ్ట్వేర్ ఇంజనీర్ పై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్లు 121(1),118(1),324(4),352, మరియు 292కింద ఎఫ్.ఐ.ఆర్ నెం.169 బై 2026గా కేసు నమోదు చేసి నిందితుడు పసుపుల యశ్వంత్ను అరెస్ట్ చేసి,నాంపల్లిలోని అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం అతనికి 14రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించిందని అబిడ్స్ పి.ఎస్ ఎస్.హెచ్.ఓ కె.పరశురామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోహిణి కార్తె ప్రారంభం..




**కొల్చారం,మే25(సూర్యరేఖ)**
రోహిణి కార్తే ప్రారంభం..రోహిణి కార్తె అంటే ఏంటీ..? ఎండలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి. రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది.నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతు ంది. దిన దిన ప్రవర్దనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకుచూపిస్తాడు. మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి.మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉంటుందో గమనిద్దాం..ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది.రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు,అగ్నిప్రమాదాలు, ఉక్కపోతలు ఉంటాయి.ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం,మజ్జిగా,పండ్ల రసాలు,కొబ్బరినీళ్ళు,నిమ్మరసం,రాగి జావ, ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూల ంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది.

## గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకం..

జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి..

గిరిపురం సర్పంచ్ బాదావత్ నీలా సైదులు

ఇటుకల గడ్డ తండాలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..



**మరిపెడ,మే25(సూర్యరేఖ)**
గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని,ఈ పథకం ద్వారా కూలీలకు ఉపాధి లభిస్తుందని సర్పంచ్ బాదావత్ నీలా సైదులు తెలిపారు.సోమవారం ఆమె మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో ని ఇటుకల గడ్డ తండాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న వంద రోజుల కూలి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నీలా సైదులు మాట్లాడుతూ.. .గ్రామంలోని ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన కూలీలకు ఉపాధి లభించడమే కాక భూగర్భ జలాలు నిల్వ ఉండటానికి దోహద పడుతుందని సర్పంచ్ తెలిపారు.జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోని పనుల్లో పాల్గొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని ఆమె కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ నీలా సైదులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాల్య,మాజీ వార్డు సభ్యుడు దేవ్,రమేష్, వెంకన్న, ఎనిమిదవ వార్డు సభ్యులు,ఏడవ వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపల్‌లో కలకలం..

ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్న ప్రజాప్రతినిధుల తీరుపై జేసీకి వినతి.!.
అవినీతి జరిగితే ఆధారాలతో ఫిర్యాదు చేయాలి..
చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రభుత్వ వ్యవస్థల గౌరవాన్ని దిగజార్చకూడదు..
పోచమ్మల అశ్విని శ్రీనివాస్ ముదిరాజ్





**రామాయంపేట,మే25(సూర్యరేఖ)** గత పది రోజులుగా రామాయంపేట పట్టణంలో ఎక్కడ నలుగురు చేరినా చర్చ అంతా ఒక్కటే... మున్సిపల్ కార్యాలయంలో చోటుచేసుకుంటున్న నాటకీయ పరిణామాలు,ప్రజాప్రతినిధుల ప్రవర్తన, అధికార వ్యవస్థపై పడుతున్న మచ్చ..ప్రజలకు సేవ చేయాల్సిన నాయకులే ప్రభుత్వ అధికారుల పట్ల ప్రజల్లో అనుమానాలు ,అవిశ్వాసం పెంచేలా వ్యవహరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పోచమ్మల అశ్విని శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు.ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ గౌరవాన్ని కాపాడాలని,మున్సిపల్ కార్యాలయంలో అవినీతి జరిగిందా లేదా అన్న వివాదాస్పద అంశంపై సమగ్ర విచారణ జరిపి,తప్పు ఎవరు చేసినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ (జేసీ)కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.అవినీతి ఆరోపణలు ఉంటే సంబంధిత ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదేనని,కానీ అదే ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పరిస్థితి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ముందు ప్రభుత్వ వ్యవస్థల ప్రతిష్ఠను దిగజార్చేలా వ్యవహరించడం వల్ల అధికార యంత్రాంగంపై నమ్మకం దెబ్బతింటుందని హెచ్చరించారు."ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన నాయకులే వ్యవస్థలను బలహీనపరిచేలా ప్రవర్తిస్తే సామాన్య ప్రజలు ఎవరిని నమ్మాలి.?.ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాల్సిన అవసరం ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది"అని అశ్విని శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. రామాయంపేట మున్సిపల్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని జరుగుతున్న పరిణామాలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,నిజానిజాలు వెలికితీసి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# యూరియాకు ప్రత్యామ్నాయాలు- యూరియాపై రైతులకు ఆందోళన అవసరంలేదు..

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ॥ జానయ్య



**రాజేంద్రనగర్,మే25(సూర్యరేఖ)** గత పది,పదిహేను సంవత్సరాల నుండి ఇతర ఎరువులతో పోలిస్తే యూరియా చౌకగా లభ్యమౌతున్నందువలన వివిధ పంటలలో యూరియా వాడకం ఇటీవల గణనీయంగా పెరిగింది. దీని వలన దిగుబడులో పెద్ద మార్పు లేనప్పటికీ ఇతర ఆరోగ్య మరియు వాతావరణ సమస్యలకు అధిక యూరియా వాడకం ప్రధాన కారణమైంది.ఈ నేపథ్యంలో గల్ఫ్ యుద్ధ ప్రభావం వలన ఒకవేళ యూరియా సరఫరా తగ్గినట్లైతే దాని ప్రభావం పెద్దగా ఉండదని,ఎందుకంటే రైతాంగానికి యూరియాకి ప్రత్యామ్నాయ మార్గాలు చాలా ఉన్నాయని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ॥ జానయ్య తెలిపారు.యూరియాపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,కొందరు దీనిపై చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా రైతులకు సలహా ఇచ్చారు.ఒకవేళ యూరియా సరఫరా రైతులు ఆశించినంత లభ్యం కానట్లైతే సుమారుగా అదే ధరలతో నానో యూరియా మార్కెట్లో కావలసినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు.నానో యూరియా వాడకం వలన కూడా మొక్కలకు కావలసిన నత్రజని అందించటం వలన యూరియా వాడకం ద్వారా వచ్చే ఫలితాలే నానో యూరియా వలన వస్తాయని ఆయన తెలిపారు.అంతే కాకుండా భారత ప్రభుత్వంచే ధృవీకరించబడిన జీవన ఎరువులు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయని,వాటిని కూడా యూరియాకి ప్రత్యామ్నాయంగా వాడవచ్చని ఆయన సలహా ఇచ్చారు.వీటితో పాటు పచ్చిరొట్ట విత్తనాలను రైతాంగం సేకరించి తొలకరి వర్షాలు రాగానే పొలాలలో చల్లి,విత్తిన 40 రోజులలో ఆయా పంటలను పొలంలో కలియదున్నినట్లైతే నేలలో సేంద్రియ కర్బనం పెరిగి నేల ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు.వీటితోపాటు పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్నినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం కొంచెం తగ్గే అవకాశం ఉన్నందున బోరు,బావులు మరియు చెరువుల క్రింద వరికి బదులు పప్పుదినుసులు లేదా నూనెగింజల పంటలతో పాటు ఇతర మెట్టపంటలు వేసుకున్నట్లైతే వాటికి యూరియా వాడకం పెద్దగా అవసరం ఉండదని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఈ సందర్భంగా రైతులు యూరియాకు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని సలహా ఇచ్చారు. ఈ పరిస్థితులను ఒక సదవకాశంగా వాడుకుని పంట మార్పిడి వైపు రైతాంగం మొగ్గు చూపాలని తద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులకు కూడా ఆదాయం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## డ్వాక్రా మహిళల అభ్యున్నతికి మరో ముందడుగు

భాగ్యనగర్ తండాలో ఘనంగా "స్త్రీశక్తి భవన" శంకుస్థాపన



**కారేపల్లి,మే25(సూర్యరేఖ)**డ్వాక్రా మహిళలకు సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు,స్వయం ఉపాధి కార్యకలాపాలకు వేదికగా నిలిచే "స్త్రీ శక్తి భవనాల" నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 8వేల స్త్రీశక్తి భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా,సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో రెండు భవనాల నిర్మాణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా స్థానికంగా శంకుస్థాపన నిర్వహించిన సర్పంచ్ బానోత్ హీరాలాల్,ఎంపీడీఓ మల్లెల రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ...మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గ్రామీణ మహిళల సాధికారతకు ఇవి ఒక పెద్ద వేదికగా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీసీ రాజేశ్వరి,పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్,ఉపసర్పంచ్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, సుమ,సంధ్య,నాయకులు భీముడు నాయక్,రాందాస్,రాంచందర్, బాబు, అప్పారావు,సెర్ప్ సిబ్బంది గౌస్ పాషా,మహిళా సంఘ బాధ్యులు అరుణ, బేగంకొనారి,నీలా బుజ్జి, స్థలదాతలు శంకర్,బుజ్జి,పంచాయితీ సిబ్బంది రాందాస్ ,హేంచంద్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామాయంపేటలో దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం..



**రామాయంపేట,మే25(సూర్యరేఖ)**రామాయంపేట మున్సిపల్ పరిధిలో సోమవారం ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాతూరి రాజు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... రామయంపేట్ పట్టణంలో 26వ తేదీ మంగళవారం దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు,వివక్ష, అంటరానితనం,మోసాల వంటి సమస్యలపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పాతూరి రాజు పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని దళిత సంఘాల నాయకులు,బాధితులు విధిగా హాజరై తమకు జరిగిన అన్యాయాలను వారి దృష్టికి దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల హక్కుల పరిరక్షణకు అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లద్దా నర్సింలు, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## అరుణ కుటుంబ సభ్యులకు కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్,

మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఏ జలీల్ పాషా



**ఉప్పల్,మే25(సూర్యరేఖ)**పేద కుటుంబానికి అండగా నిలిచి కళ్యాణలక్ష్మి పథకం చెక్ రావడానికి మేడ్చల్ మల్కాజి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా తన వంతు సహాయ సహకారాలు అందించారు.ఇందర్ రాజ్,సుశీల దంపతుల కూతురు అరుణ వివాహం ఇటీవల జరిగింది.కల్యాణలక్ష్మి పథకానికి ఆ కుటుంబం దరఖాస్తు చేసుకుంది.అయితే ఏ విషయం తెలియని వారు జలీల్ పాషాను ఆశ్రయించారు. ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కు రావడానికి పూర్తి సహాయ సహకారాలు అందించి చెక్కు మంజూరు చేయించారు. సోమవారం కళ్యాణ లక్ష్మిచెక్ ను ఇందర్ రాజు, సుశీల దంపతులకు జలీల్ పాషా అందజేశారు.తన కూతురుకు సంబంధించిన కల్యాణలక్ష్మి చెక్ మంజూరు కావడానికి సహకరించిన జలీల్ పాషాకు అరుణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జలీల్ పాషా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మంజూరులో అవసరమైన తక్షణ చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన వెల్లడించారు.

## మహిళల సాధికారతకు శ్రీకారం

పాత కమలాపురంలో ఘనంగా "విఓ భవనం" శంకుస్థాపన



**కారేపల్లి,మే25 (సూర్యరేఖ)** గ్రామీణ మహిళల అభివృద్ధి,సమావేశాలు మరియు స్వయం ఉపాధి కార్యకలాపాలకు కేంద్రంగా నిలిచే "మహిళ స్త్రీ శక్తి భవనం"నిర్మాణానికి పాత కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాత కమలాపురం బొడ్రాయి సెంటర్ అంగన్‌వాడీ పాఠశాల సమీపంలో ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ స్వాతి,ఉపసర్పంచ్ శ్రీను పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఈ శక్తి భవనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు .గ్రామ మహిళలు సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఇది ఒక శాశ్వత వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,ఈవో సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు దారావత్ పాండ్యానాయక్,మాజీ దుబ్బతండ ఎంపీటీసీ,కారేపల్లి ఎంపీటీసీ ,మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీను,మాజీ రైతుబంధు కారేపల్లి మండల కన్వీనర్, గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 20వేలు లంచం తీసుకొంటూ ఏసీబీ వలలో పడ్డ విద్యాశాఖ రికార్డ్ అసిస్టెంట్..

**నాంపల్లి,హైదరాబాద్,మే25(సూర్యరేఖ)** అమీర్ పేట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కార్యాలయంలోని రికార్డ్ అసిస్టెంట్ 20 వేలు లంచం తీసుకొంటూ ఏసీబీ వలలో చిక్కుకున్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అమీర్పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఎస్.శివానంద ఫిర్యాదిదారుడి తల్లికి సంబంధించిన పెన్షన్ ప్రయోజనాల ఫైల్ను ఉన్నతాధికారులకు ప్రాసెస్ చేసి,సమర్పించడం మరియు పదవీ విరమణ ప్రయోజనాల సెటిల్మెంట్లను తంతు పూర్తి చేయడం వంటి అధికారిక సహాయం చేసినందుకు గాను ఫిర్యాదిదారుడి నుండి రూ.20 వేలు లంచం డిమాండ్ చేసి,తీసుకుంటుండగా ఏసీబీ,సిటీ రేంజ 2 యూనిట్కు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు.అతని వద్ద నుండి వివాదాస్పదమైన రూ.20,వెల రూపాయల లంచాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ విధంగా ఏఓ అక్రమ ప్రయోజనం పొందడానికి తన విధిని సక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వర్తించారన్నారు.అందువల్ల నిందితున్నీ అరెస్టు చేసి,జ్యుడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని ఎస్పీఈ మరియు ఏసీబీ కేసుల గౌరవనీయ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరచడం జరుగుతోందని,ఈ కేసు దర్యాప్తులో ఉందని,భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయన్నారు.

**ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్1064 ..**

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన పక్షంలో,చట్ట ప్రకారం చర్య



తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్1064ను సంప్రదించవలసిందిగా కోరడమైనది.ఏసీబీ తెలంగాణను వాట్సాప్ 9440446106 ,ఫేస్బుక్ మరియు ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ల ద్వారా కూడా సంప్రదించవచ్చునాని,తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యుఆర్ కోడ్ కూడా ప్రదర్శించబడుతుందని పేర్కొంటూ,బాధితుడ లేదా ఫిర్యాదు దారుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అవినీతి నిరోధక బ్యూరో జాయింట్ డైరెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# నజరేన్ గ్లామర్ స్కూల్ అడ్మిషన్, సర్టిఫికెట్ల జారీలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి..



అదికార ప్రతినిధి భాస్కర్ ములకల

**హైదరాబాద్,మే25(సూర్యరేఖ)**డబిల్ పూర్ లోని నాజరాన్ గ్రామర్ స్కూల్ భారత బైబిల్ కాలేజీ అడ్మిషన్లు విషయంలో,రెండు వర్గాల మధ్య సొసైటీ విభేదం విద్యార్థుల భవిష్యత్తు తీవ్ర అంతరాయం ఏర్పడిందని సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో భాస్కర్ ములకల కలెక్టర్,డిఇఓ లకు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విద్యాశాఖ కమిషనర్,డీఈవో జిల్లా కలెక్టర్లు తక్షణమే జోక్యం చేసుకొని రెండు మేనేజ్మెంట్ల మధ్య వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించి, విద్యార్థులకు అడ్మిషన్లు టీసీల జారి ప్రక్రియలో మరియు టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.వందలాదిగా ఉన్న స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా సజావుగా నడుస్తున్న కాలేజ్ మరియు స్కూల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ విభాగంలో ఫిర్యాదు చేశారు.మేడ్చల్ పోలీసులు బీబీసీ నాజారెన్ స్కూల్ చట్ట ప్రకార నిర్వహించేందుకు పోలీసులు స్థానిక నాయకులు సహకరించాలని బిబిసి ఎన్జిఎచ్ఎస్ రిప్రజెంటేటివ్ అండ్ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ ములకల పత్రికలకు తెలిపారు.త్వరలో హైకోర్టులో ఎన్జీహెచ్ఎస్.బిబిసి



విద్యార్థులు, ఉపాద్యాయులు,ఉద్యోగులు తరపున రిట్ పిటిషన్ దాఖలు చేసి,క్రైస్తవ విద్యా సంస్థలు పేరు ప్రతిష్టలను కాపాడుతూ,విద్యార్థుల భవిష్యత్తుకు టీచర్లకు ఉద్యోగ భద్రతకు చట్టప్రకారం కృషి చేస్తానని పత్రికలకు తెలిపారు.

## మహిళల ఆర్థిక ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం..

మహిళా శక్తిని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం..

ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

**మరిపెడ,మే 25 (సూర్యరేఖ)** మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం అని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్చుతండా గ్రామ పంచాయతీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుంచి మంజూరైన రూ.10లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘాల వివో కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు.అనంతరం సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్రెడ్డి ఆలోచన అని,అందుకు ప్రతి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమంలో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.బస్సులో ఉచిత ప్రయాణం,మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,ఐకేపీ కేంద్రాల నిర్వహణ,మహిళా శక్తి క్యాంటీన్లు,సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుతో ప్రభుత్వం మహిళలకు ఆలంభనగా ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత ప్రభత్వాలకంటే భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని అనేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు.మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం సహాయక సంఘాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. లచ్య తండా గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకుసుమారు 40లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం,రూ.10 లక్షలతో వివో భవన నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఈఈ నరసింహ నాయక్,మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ






జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రవి నాయక్,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,లచ్చ తండ సర్పంచ్ గుగులోతు సరోజ నరేందర్,గుర్రప్పతండ సర్పంచ్ శరత్,కౌన్సిలర్ జాటోత్ సురేష్,బాల్ని ధర్మారం ఉప సర్పంచ్ బండారి వెంకన్న,కాంగ్రెస్ నాయకులు మెంచు అశోక్,బండ మధు రెడ్డి,రామ సహాయం రఘునందన్ రెడ్డి,జరుపుల ఉపేందర్,బానోత్ రమేష్,బానోత్ వెంకన్న, లక్ష్మణ్,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ అజయ్,ఆర్ఐ శరత్ చంద్ర,ఎంపీఓ సోమల నాయక్,ఏపిఎం అలివేలు మంగ,వివో అధ్యక్షురాలు బుజ్జమ్మ,జీపి పెద్దలు,నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తాం..

సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

ప్రజావాణికి ఒక ఫిర్యాదు..

అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య



**రాజేంద్రనగర్,మే25(సూర్యరేఖ)** అధికారులు క్షేత్రస్థాయిలో ఉంచి ప్రజల సమస్యలను తెలుసుకొని, వెంటనే పరిష్కరిస్తామని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య తెలిపారు.సోమవారం అత్తాపూర్ సర్కిల్ అన్ని శాఖల అధికారుల బృందం మధ్య ప్రజావాణి కార్యక్రమం జరిగింది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఒక్క ఫిర్యాదు వచ్చింది.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిష్కరిస్తు న్నామని తెలిపారు.ఫిర్యాదు స్వీకరించిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి విచ్చేస్తామని.సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు .ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరిస్తామని వివరించారు.ఈ ప్రజావాణిలో శానిటేషన్ సంబంధిత ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ కనీస ప్రాథమిక వసతులు సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు .నూతన సీసీ రోడ్ల ఏర్పాటు పై ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు ఆదేశాలు ఉన్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు.సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

## మహిళలకు ఉపాధి కల్పించాలి..

నసీమ్ సుల్తానా



**జల్ పల్లి,మే25(సూర్యరేఖ)**జల్ పల్లి సర్కిల్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించలని,మహిళలకు స్వయం ఉపాధి కోసం జల్ పల్లిలో సెట్విన్ సెంటర్ ఏర్పాటు చేయించి మహిళకు,టైలరింగ్,కార్చుఫ్, ఎంబ్రాయడరీ, బ్యూటిషియన్,ఇతర స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇప్పించాలని, నసీమ్ సుల్తానా తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణను కోరారు. స్పందించిన ఆమె త్వరలో సంబంధిత మంత్రులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి సర్కిల్ మహిళ నాయకులు,అస్మా బేగం,నసీమ్ మినహజ్,లు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం ..



**జల్ పల్లి,మే 25(సూర్యరేఖ)** ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామం,రంగనాయ కుల కాలనీకి చెందిన దేరంగుల ప్రేమలత భర్త దేరంగుల రాజేష్(36)కు 11సంవత్సరాల మనోజ్,9 సంవత్సరాల వరుణ్ తేజ్ ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈనెల 23న తన భర్త రాజేష్ ఇంటి నుండి బయటికి వెళ్లి,తిరిగి రాలేదు.ఈ విషయంపై తన కుమారులను అడగ్గా,ఉదయం కారులో బయటికి వెళ్ళాడని సమాధానం ఇచ్చారు. దీంతో ప్రేమలత తన భర్తకు ఫోన్ చేయగా,అతను ఫోన్ ఎత్తలేదు. ప్రేమలత తన భర్త కోసం వెతకగా, ఆమె బావమరిది నాగరాజు,ఆమె భర్త బండ్లగూడలోని ఒక మెకానిక్ షాపులో కారును తీసుకువెళ్లాడని,ఆ మెకానిక్ షాప్ కు వెళ్లి విచారించగా,ఆమె భర్త కారుని రిపేర్ కోసం అక్కడ వదిలి వెళ్ళిపోయాడని చెప్పాడు.తర్వాత ఆమె బావమరిది కారును తనిఖీ చేయగా,ప్రేమలత భర్త తన మొబైల్ ఫోన్ ను కారు లోపల వదిలి వెళ్ళిపోయినట్లు కనుగొన్నారు.దీంతో కుటుంబ సభ్యులు రాజేష్ కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో,పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి..




రాస్తారోకో చేపట్టిన బిజెపి నేతలు..
పాల్గొన్న అందెల శ్రీరాములు,కోలన్ శంకర్ రెడ్డి




**జల్ పల్లి,మే25(సూర్యరేఖ)**ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రోటోకాల్ పై ఉన్న శ్రద్ధ,అభివృద్ధి పనులపై లేదని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు,బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి,లు మండిపడ్డారు.దమహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బాలాపూర్ డివిజన్ ఆర్.సి.ఐ ఎక్స్ రోడ్ నుండి శ్రీశైలం హైవే వరకు బీటీ రోడ్డు విస్తరణ కోసం హెచ్.ఆర్.డి.సి.ఎల్ నిధుల ద్వారా సుమారు 32కోట్లతో పనులను చేపడుతున్నామని, హడావిడిగా నవంబర్30,2024 సంవత్సరంలో శంకుస్థాపన కార్యక్రమం చేసిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేటికీ ఆ పనులు పూర్తి కాకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఎయిర్ పోర్ట్ కు వెళ్ళవలసిన ప్రయాణికులు సమయానికి చేరుకోలేకపోతున్నారని,దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.ఈ మేరకు సోమవారం ప్రజల పక్షాన బడంగ్ పేట్ సర్కిల్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో శిలాఫలకాల మంత్రిగా గుర్తింపు పొందిన స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు.రోడ్డు విస్తీర్ణ పనుల కోసం శంకుస్థాపన చేసి 18 నెలలు గడుస్తున్న నేటికీ ఆ పనులు పూర్తి కాకపోవడం దురదృష్టకరమని,వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం శంకుస్థాపన చేసి మర్చిపోయిన కాంగ్రెస్ నేతలకు గుర్తు చేసేలా శిలాఫలకానికి బిజెపి నేతలు పాలాభిషేకం చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, బాలాపూర్,బడంగ్ పేట్,నాదర్గుల్,మీర్పేట్,ప్రశాంతి హిల్స్, జిల్లెలగూడ డివిజన్ల అధ్యక్షులు, పదాధికారులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ మోర్చాల నాయకులు మరియు వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు..



ఉస్మాన్ నగర్ కాలనీలో పర్యటించి,ప్రజా సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**జల్ పల్లి,మే25(సూర్యరేఖ)** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే జల్ పల్లి అధికారులపై మండిపడ్డారు.జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ ఉస్మాన్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లోపించి, మురుగునీరు రోడ్లపై,స్థానికుల ఇళ్లలోకి చేరడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సోమవారం జల్ పల్లి సర్కిల్ పరిధి ఉస్మాన్ నగర్ కాలనీలో పర్యటించి, ప్రజల సమస్యలను పరిశీలించారు .ప్రజల ఇళ్లల్లోకి మురుగునీరు చేరుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత రెండేళ్లుగా డ్రైనేజీ మెయింటెనెన్స్ లోపించడం వల్ల కాలనీలు అపరిశుభ్రంగా మారాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను పర్యవేక్షిస్తున్నప్పటికీ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రజాపాలన-ప్రగతిపాలన అని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజా పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కనీసం గల్ఫర్ మెషిన్ తో శుభ్రం చేసే పరిస్థితిలో అధికారులు ఉన్నారంటే,ప్రజాపాలన ఎలా సాగుతుందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఉస్మాన్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై ఎమ్మెల్యే వెంటనే జోనల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడారు,డ్రైనేజీ మురుగునీరు ఇళ్లలోకి రావడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడే పరిస్థితి అక్కడ నెలకొందని,వెంటనే సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని సూచించారు.జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే చంద్రయన్ గుట్ట నుండి తుక్కుగూడ వరకు నేషనల్ శ్రీశైలం హైవే రోడ్డు వెడల్పుకు గతంలో ప్రపోజల్ పెట్టామని,ప్రస్తుతం ఆ రోడ్డు వెడల్పుకు 84కోట్ల నిధులు మంజూరయ్యాయని,వర్క్ మొదలుపెట్టే సమయంలో అధికారులు అక్కడున్న షాపులు, ఇండ్లు ఉన్నవారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్రామ్,నాయకులు షేక్ అఫ్జల్, సయ్యద్ యూసుఫ్ పటేల్,బర్కత్ అలీ,ఆరిఫ్ అలీ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇదేనా ప్రజా పాలన హరీష్ ఫైర్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య సేవలు కుప్పకూలాయని మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తాండూరులో అంబులెన్స్ రాక రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై మహిళ ప్రసవించడం, భద్రాచలంలో వాహనం లేక మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పేదల కోసం తెచ్చిన 108 అంబులెన్స్, పరమపద వాహనాలను నిర్వీర్యం చేశారని మండిపడుతూ.. ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే అత్యవసర సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ప్రజా పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సంరక్షణ వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తమైందని పేద ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాండూరు మరియు భద్రాచలం ప్రాంతాల్లో చోటుచేసుకున్న రెండు వేర్వేరు హృదయవిదారక సంఘటనలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ మేరకు ఆయన చేసిన ట్వీట్ చేశారు.'వికారాబాద్ జిల్లా తాండూరులో ఒక నిరుపేద గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో తల్లడిల్లుతూ అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో విధిలేక ఆమె రైల్వే ప్లాట్‌ఫారమ్‌పైనే బిడ్డకు జన్మనివ్వాల్సి వచ్చింది. ఒక గర్భిణీకి కనీస వైద్య రవాణా సదుపాయం కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట' అని హరీష్ రావు దుయ్యబట్టారు. అలాగే భద్రాచలంలో జరిగిన మరో సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో వ్యక్తి మరణిస్తే మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వగ్రామానికి తరలించేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి యాజమాన్యం కనీసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా సమకూర్చలేదన్నారు. దీనితో ఆ పేద కుటుంబ సభ్యులు తమ బంధువు శవాన్ని భుజాలపైనే మోసుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్‌లు లేవు.. చనిపోయాక కనీస మానవీయ గౌరవంతో తీసుకెళ్లడానికి వాహనాలు లేవని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు 108

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**జల్ పల్లి,మే25(సూర్యరేఖ)** సోమవారం చేపట్టిన రైతు గోస యాత్రలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తో కలసి బీజేపీ రాష్ట్ర కో- ఆపరేటివ్ సెల్ కన్వినర్ కోలన్ శంకర్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు.

## నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకుడు పోగుల శ్రీనివాస్..

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



**మరిపెడ,మే25(సూర్యరేఖ)** తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు నిలబడిన నిబద్ధతగల కమ్యూనిస్టు నాయకుడు పోగుల శ్రీనివాస్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి కొనియాడారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా రాజోలు సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పోగుల శ్రీనివాస్ స్థూపాన్ని ఆవిష్కరించగా అరుణ పతాకాన్ని జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థి,యువజన సంఘాలలో చురుకైన పాత్ర పోషించి మరిపెడ,డోర్నకల్ మండల కార్యదర్శిగా,జిల్లా కార్యవర్గ సభ్యునిగా,గీతా పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మూడు దశాబ్దాలుగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి పార్టీ విస్తరణలో తనదైన శైలిలో పనిచేసి,ప్రజా పోరాటాలలో పాల్గొని నిజాయితీగల కమ్యూనిస్టుగా నిలిచిన శ్రీనివాస్ పోరాట స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి,హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు వరిపెల్లి వెంకన్న,పెరుగు కుమార్,చింతకుంట్ల వెంకన్న, నవీన్,బాలకృష్ణ,బస్వ కొమరయ్య,బుర్ర సమ్మయ్య,బొల్లం ఉప్పలయ్య,కలగుర నాగరాజు,నక్క నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు తోట లాలయ్య,మారగని వీరభద్రం,నామ సైదులు, కుటుంబ సభ్యులు సూరంభ,హరిత రాజు,గోపి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు మరో రూ.20 పెరగనున్నాయా..?

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పటికే నాలుగుసార్లు పెరిగాయి. ఒక లీటరుపై దాదాపు రూ.7.38 వరకు భారం పడింది. ఈ పెంపు ఇంతటితో ఆగదని సమాచారం. చమురు సంస్థల నష్టాల నేపథ్యంలో ధరలు మరింత పెంచక తప్పదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఇండియన్ ఆయిల్ భారత్ పెట్రోలియం హిందుస్థాన్ పెట్రోలియం లాంటి ప్రభుత్వ రంగ సంస్థల నష్టాలు తాజా పెంపుతో పూర్తిగా భర్తీ కాలేదు. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు, మన రిటైల్ ధరలకు ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేయాలంటే లీటరుపై మరో రూ.20 నుంచి రూ.33 వరకు పెంచాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఒక్కసారిగా అంత భారం మోపడం సాధ్యం కాకపోయినా.. విడతల వారీగా ధరల బాదుడు తప్పదని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు పాల్పడటంతో ఫిబ్రవరి 28 నుంచి అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. కానీ మనదేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల కారణంగా వరుసగా 74 రోజులపాటు ఇంధన ధరలను పెంచకుండా నిలిపివేశారు. భారత్ తన అవసరాల కోసం 88 శాతం ముడిచమురును దిగుమతి చేసుకుంటుంది. కానీ ధరలను స్థిరంగా ఉంచడంవల్ల మూడు ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలపై ఏకంగా రూ.1.2 లక్షల కోట్లకుపైగా భారం పడింది. ఇప్పుడు ఆ మూడు ఆయిల్ కంపెనీల నష్టాలను పూడ్చేందుకు ధరల పెంపుపై దృష్టిసారించారు. ఇప్పటికే గత పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్ ధరలను పెంచారు. అయితే ఇరాన్, అమెరికా మధ్య చర్చలు సఫలమైతే మన చమురు సంస్థలకు ఊరట కలుగుతుంది. అయినా రవాణా ఖర్చులు, పాత నష్టాలవల్ల ధరల భారం వెంటనే తగ్గే అవకాశం లేదు. ఇటు ప్రజలపై ద్రవ్యోల్బణ భారం పడకుండా అటు చమురు సంస్థలు నష్టపోకుండా చూడటం ఇప్పుడు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.

## హైదరాబాద్ ఫార్మా కంపెనీ లాభం హైజంప్

ఫార్మాస్యూటికల్స్ రంగ కంపెనీ సాయి పేరెంటరల్స్ గత ఆర్థిక సంవత్సరం(2025--26) చివరి త్రైమాసికంలో పటిష్ఠ ఫలితాలు ప్రకటించింది. క్యూ4 (జనవరి--మార్చి)లో నికర లాభం భారీగా జంప్‌చేసి రూ. 13 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2024--25) ఇదే కాలంలో కేవలం రూ. 1.6 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 74 కోట్ల నుంచి రూ. 201 కోట్లకు ఎగసింది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 6 కోట్ల నుంచి రూ. 29 కోట్లకు మెరుగుపడింది. పూర్తి ఏడాదికి నికర లాభం 45 శాతం వృద్ధితో రూ. 14 కోట్లను అధిగమించింది. 2024--25లో రూ. 10 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 159 కోట్ల నుంచి రూ. 381 కోట్లకు జంప్ చేసింది. కన్సాలిడేటెడ్ ఫలితాలివి.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713